నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 24-7-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:279 పేజీలు:6 వెల: రూ.1/-

త్వరలోనే సెమీ అండ్ రెసిడెన్షియల్ పాఠశాలలు : భట్టి విక్రమార్క

హైదరాబాద్, జులై 23 :ఎడ్యుకేషన్ విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డే స్కూల్ కాకుండా సెమీ అండ్ రెసిడెన్షియల్ పాఠశాలలు త్వరలోనే ప్రారంభం కాబోతున్నాయని ప్రకటించారు. ఈరోజు (మంగళవారం) తెలంగాణ సచివాలయంలో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ

ఇప్పుడున్న ప్రభుత్వ విద్యకంటే నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని.

ఒక్కో పాఠశాల కోసం రూ.80 నుంచి రూ.100 కోట్లు ఖర్చు చేయబోతున్నామని అన్నారు. ఒక్రేజ్, బిర్లా ఓపెన్ స్కూల్స్ టైప్ ప్రభుత్వ పాఠశాలలు రాబోతున్నాయని చెప్పారు. ప్రతీ మండలానికి రెండు లేదా మూడు పాఠశాలలు తొలుత రాబోతున్నాయని అన్నారు.

బడ్జెట్‌లో తెలంగాణపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరించింది

-రాష్ట్ర అభివృద్ధి విషయంలో పెద్దన్నలా వ్యవహరించాలని కోరా
- కిషన్ రెడ్డి మౌనం.. బానిస మనస్తత్వంతో తెలంగాణకు అన్యాయం
-పునర్విభజన చట్టాన్ని ప్రస్తావిస్తూ ఏపీకి కేంద్రం నిధులు కేటాయింపు
-పునర్విభజనచట్టం ప్రకారం తెలంగాణకు నిధులు ఎందుకు కేటాయించలేదు?
-పోలవరానికి నిధులు ఇచ్చినప్పుడు.. తెలంగాణలో పాలమూరు ఎత్తిపోతలకు ఎందుకు నిధులు ఇవ్వరు
-కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలి-ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసహనం



హైదరాబాద్ జూలై 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్();వికసిత్ భారత్ 2047 బడ్జెట్‌లో తెలంగాణపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తాను స్వయంగా ప్రధానిని మూడుసార్లు కలిసి తెలంగాణ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరానన్నారు. వివక్ష లేని, వివాదాలు లేని సత్సంబంధాలు ఉండాలని, అభివృద్ధికి సహకరించాలని కోరామని తెలిపారు. రాష్ట్రానికి వచ్చినప్పుడు అభివృద్ధి విషయంలో పెద్దన్నలా వ్యవహరించాలని ప్రధానికి చెప్పామని.. వివక్షను తొలగించి నిధులు కేటాయించాలని కోరామని గుర్తు చేశారు. మొత్తం బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్ని తొలగించారని ఆరోపించారు. తెలంగాణ అనే పదాన్ని వలకడానికే కేంద్రం ఇష్టపడడం లేదని.. వారి మనసులో ఇంత కక్ష ఉందని తెలంగాణ ప్రజలు అనుకోలేదన్నారు. పునర్విభజన చట్టాన్ని ప్రస్తావిస్తూ ఏపీకి కేంద్రం నిధులు కేటాయించిందని.. మరి పునర్విభజనచట్టం ప్రకారం తెలంగాణకు నిధులు ఎందుకు కేటాయించలేదు? అని ప్రశ్నించారు.మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి, రీజనల్ రింగ్ రోడ్డుకు.. ఏ విషయంలోనూ తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించలేదన్నారు. ఐటీఐఆర్ గురించి ప్రస్తావించలేదని.. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అనేది బోగస్ నినాదంగా మార్చారన్నారు. వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగం కాదని ప్రధాని భావిస్తున్నారన్నారు. ఇది వికసిత్ భారత్ బడ్జెట్ కాదు.. ఇది కుర్చీ బచావో బడ్జెట్ అని విమర్శించారు. బీహార్, ఏపీకి తప్ప ఇతర రాష్ట్రాల అభివృద్ధికి నిధులు కేటాయించలేదని.. ఇంతటి వివక్ష, కక్షపూరిత వైఖరి ఎప్పుడూ చూడలేదన్నారు. బీజేపీకి తెలంగాణ నుంచి ఓట్లు సీట్లు మాత్రవేసుకావాలని.. కానీ అభివృద్ధి పట్టదా? అంటూ ప్రశ్నించారు. బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కిషన్ రెడ్డి, బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర వైఖరికి నిరసనగా కేంద్ర మంత్రివర్గం నుంచి కిషన్ రెడ్డి రాజీనామా చేసి బయటకు రావాలన్నారు. తెలంగాణకు ఐఐఎం ఇవ్వం అని కేంద్రం చెప్పినా కిషన్ రెడ్డి ఎందుకు మంత్రివర్గంలో కొనసాగాలి? అంటూ ప్రశ్నించారు. ప్రధానిని మేం పెద్దన్నగా భావిస్తే? ఆయన దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారన్నారు.కేవలం క్విడ్ ప్రో కో విధానంలో కుర్చీ కాపాడుకునేందుకే ప్రధాని బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చారన్నారు. తెలంగాణ హక్కుల కోసం పార్లమెంట్‌లో కాంగ్రెస్ నిరసన తెలుపుతుందన్నారు. విభజన చట్టం కేవలం ఏపీకి మాత్రమే కాదు.. తెలంగాణకు వర్తిస్తుందన్నారు. బడ్జెట్‌ను సవరించి బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు ప్రాజెక్టు, మెట్రో విస్తరణ, మూసీ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీజేపీకి తెలంగాణలో నూకలు చెల్లినట్లేనన్నారు. కిషన్ రెడ్డి మౌనం.. బానిస మనస్తత్వంతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. మంత్రి పదవి కోసం తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోదీ వద్ద తాకట్టు పెట్టొద్దన్నారు. పోలవరానికి నిధులు ఇచ్చినప్పుడు.. తెలంగాణలో పాలమూరు ఎత్తిపోతలకు ఎందుకు నిధులు ఇవ్వరో కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. పార్లమెంట్‌లో నిరసనకు బీజేపీ ఎంపీలకలిసి రావాలన్నారు. తెలంగాణపై మోదీ కక్షపూరిత వైఖరిని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని.. ఇది ఇలాగే కొనసాగితే మరో ఉద్యమం తప్పదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

బడ్జెట్‌లో దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను 10% నుండి 12.5%కి పెంపు

న్యూఢిల్లీ జూలై 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: 2024-25 కేంద్ర బడ్జెట్‌లో అన్ని ఆర్థిక , ఆర్థికేతరాలపై దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను (ఎఅఉ)ని 10 శాతం నుండి 12.5 శాతానికి పెంచింది ప్రభుత్వం, అయితే కొన్ని ఆస్తులపై స్వల్పకాలిక మూలధన లాభాల పన్ను (ఎఅఉ) 20 శాతం ఉంటుంది.ఇంకా, దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను మినహాయింపు పరిమితిని రూ.1 లక్ష నుంచి రూ.1.25 లక్షలకు పెంచారు. ఒక సంవత్సరానికి పైగా ఉన్న లిస్టెడ్ ఫైనాన్షియల్ ఆస్తులను దీర్ఘకాలికంగా వర్గీకరిస్తామని బడ్జెట్ ప్రకటించింది."కొన్ని ఆర్థిక ఆస్తులపై స్వల్పకాలిక లాభాలు ఇకపై 20 శాతం పన్ను రేటును ఆకర్షిస్తాయి, అయితే అన్ని ఇతర ఆర్థిక ఆస్తులు , అన్నింటిపై ఆర్థికేతర ఆస్తులు వర్తించే పన్ను రేటును ఆకర్షిస్తూనే ఉంటాయి" అని జూలై 23న తన బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.సీతారామన్ 2024 బడ్జెట్‌లో సెక్యూరిటీలలో ఆప్షన్ అమ్మకంపై ఆప్షన్ ప్రీమియంలో 0.0625 శాతం నుండి 0.1 శాతానికి , సెక్యూరిటీలలో ఫ్యూచర్స్ అమ్మకంపై 0.0125 నుండి సెక్యూరిటీస్ లావాదేవీల పన్ను (ఎుు) రేట్లను పెంచాలని ప్రతిపాదించారు. అటువంటి ఫ్యూచర్స్ వర్తకం చేసే ధరలో శాతం నుండి 0.02 శాతం.క్యాపిటల్ గెయిన్స్ స్ట్రక్చర్‌లోని ట్వీక్‌లకు ప్రతిస్పందిస్తూ, సెన్సెక్స్ 800 పాయింట్లకు పైగా పతనంతో భారతీయ ఈక్విటీ మార్కెట్లు కుప్పకూలాయి. ఇండెక్స్ కాస్త తర్వాత కోలుకుని 600 పాయింట్ల వరకు ఎరుపు రంగులో ట్రేడవుతోంది.

రూ.48.21 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్

-మొత్తం ఆదాయాన్ని రూ.32.07 లక్షల కోట్లు
-దానిలో పన్ను ఆదాయాన్ని రూ.28.83 లక్షల కోట్లు
-అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు
-యథాతథంగా క్యాపిటల్ ఎక్స్ పెండీచర్
-తగ్గిన క్యాన్సర్ మందులు, మొబైల్ ఫోన్లు, ఛార్జర్లు, బంగారం, వెండి ధరలు
-ప్లాస్టిక్ ఐటమ్‌లు, పవీసీ ఫ్లెక్స్ బ్యానర్లు, సోలార్ గ్లాస్, టిన్డ్ కాపర్ ధరలు పెరుగుదల

న్యూ డిల్లీ జూలై 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్):ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్ సభలో ప్రవేశ పెట్టారు. తొమ్మిది సూత్రాల ఆధారంగా బడ్జెట్ రూపకల్పన చేసినట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన ? నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన ? ఆవిష్కరణలు, తయారీ ? సేవలు, తర్వాతతరం సంస్కరణలు.. ఈ తొమ్మిది సూత్రాల ప్రాధాన్యంగా తీసుకుని బడ్జెట్ రూపొందించినట్లు తన ప్రసంగంలో విత్త మంత్రి ప్రకటించారు.ఇక ఈ బడ్జెట్ మొత్తంలో వివిధ రంగాలన్నింటికి కలిపి రూ.48.21 లక్షల కోట్ల కేటాయింపులు చేశారు. అంటే స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు. ఇందులో మొత్తం ఆదాయాన్ని రూ.32.07 లక్షల కోట్లుగా, దానిలో పన్ను ఆదాయాన్ని రూ.28.83 లక్షల కోట్లుగా చూపించారు. ఈ ఏడాది ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని బడ్జెట్‌లో అంచనా వేశారు. అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లుగా అంచనా కట్టారు. అదేవిధంగా నూతన పింఛన్ విధానంలో త్వరలో మార్పులు చేయనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వం పేదలు, మహిళలు, యువత, రైతులను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ ను రూపొందించిందని అన్నారు. ఈ తాత్కాలిక బడ్జెట్ లో ప్రభుత్వం తన పెట్టుబడి వ్యయం(క్యాపిటల్ ఎక్స్ పెండీచర్)ను ఏ మాత్రం మార్చకుండా యథాతథంగా రూ. 11.11 లక్షల కోట్లుగా ఉంచింది. ఐదేళ్లలో 20 లక్షల యువతకు కేంద్రం నైపుణ్య వధకాలు ప్రవేశపెట్టి శిక్షణ ఇవ్వనుందన్నారు. టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు 12 నెలల ఇంటర్న్ షిప్ అవకాశాలు

పీఠాసీన : మాననీయ అధ్యక్ష

కల్పించేనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్న్ షిప్ భత్యంగా నెలకు రూ.5000, వన్ టైమ్ అసిస్టెన్స్ కింద రూ. 6000 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇక కంపెనీలు ఇంటర్న్ షిప్ వ్యయంలో 12 శాతం భరించాల్సి ఉంటుం ది.బీహార్, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూడా దృష్టి సారిస్తామని నిర్మలా సీతారామన్ అన్నారు. బీహార్ లో విమానాశ్రయాలు, మెడికల్ కాలేజ్ లు, క్రీడల మౌలిక వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అభివృద్ధి పరుస్తామన్నారు. కాగా ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15000 కోట్లను కేటాయించారు.బడ్జెట్ ప్రభావం వల్ల ధరలు తగ్గిన వాటిల్లో మూడు రకాల క్యాన్సర్ మందులు, మొబైల్ ఫోన్లు, ఛార్జర్లు, దిగుమతి చేసిన బంగారం, దిగుమతి చేసిన వెండి ఉన్నాయి. లెదర్ గూడ్స్ , సీఫుడ్, ఎక్స్ రే ట్యూబ్‌లు, రొయ్యలు, ఫిష్ ఫీ డ్, ఉక్కు, రాగి, సోలార్ సెల్స్-ప్యానళ్ల తయారీకి అవసరమైన వస్తువులు, 25 రకాల క్రిటికల్ మినరల్స్, బ్రూడ్‌స్టాక్, పాలీచేటి వార్మ్స్, ష్రింప్, ఫిష్ ఫీడ్, మిథైలిన్ డైఫినైల్ డిస్సోసియనేట్(ఎండీఐ) ఉన్నాయి. ఇక ధరలు పెరిగిన వస్తువుల్లో ప్లాస్టిక్ ఐటమ్‌లు, పవీసీ ఫ్లెక్స్ బ్యానర్లు, సోలార్ గ్లాస్, టిన్డ్ కాపర్ ఇంటర్‌కనెక్ట్, అమ్మోనియం నైట్రేట్ ఉన్నాయి. మొబైల్ ఫోన్లపై, యాక్సెసరీలపై, ఛార్జర్స్ పై 15 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు కేటాయించారు. ఉన్నత విద్య, దేశీయ సంస్థలకు రూ. 10 లక్ష ల కోట్లు కేటాయించారు. ఇకపోతే స్థూల జాతీయోత్పత్తి(జిడిపి) లోటు 4.9 శాతం ఉండగలదన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 4.5 శాతం ఆర్థిక లోటుకే చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదాయపు పన్ను చట్టం, 1961 యొక్క సమగ్ర సమీక్షను కూడా ప్రకటించారు. ఇది సంక్షిప్తంగా, సులభంగా చదవడానికి , వ్యాజ్యాన్ని తగ్గించడానికి ఉద్దేశించబడింది. "ఆరు నెలల్లో పూర్తవుతుంది" అని కూడా ఆమె అన్నారు.

ఈ నెల 31వ తేదీ వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

హైదరాబాద్ జూలై 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్) : ఈ నెల 31వ తేదీ వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. 25వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. 26, 28 తేదీల్లో అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. 31వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలుపనుంది. రేపు పంటల రుణమాఫీపై చర్చ జరగనున్నట్లు సమాచారం.బీఏసీ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్‌లు, బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు, ప్రశాంత్ రెడ్డి, బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి బలాల హాజరయ్యారు.కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతిపట్ల శాసనసభ ఇవాళ సంతాపం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆమె మృతికి సంతాపంగా సభ్యులందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం సభను బుధవారం ఉదయం 10 గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు.

కేంద్ర బడ్జెట్ 2024-25 ప్రవేశ పట్టడానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం

న్యూ ఢిల్లీ జూలై 23 (ఎకిస్ ప్రెస్ న్యూస్);: కేంద్ర బడ్జెట్ 2024-25 ప్రవేశ పట్టడానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. అనంతరం బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి ముందు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్రపతి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బడ్జెట్ ట్యాబ్లెట్‌తో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన పార్లమెంట్‌కు చేరుకున్నారు. కేంద్ర బడ్జెట్‌ను ఆమోదించడానికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్రమంత్రి వర్గం పార్లమెంట్‌లో సమావేశమైంది.భారత దేశాన్ని అభివృద్ధి, ప్రగతి పథంలో నడిపించే విధంగా ఈ బడ్జెట్ ఉంటుందని కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా తెలిపారు. ఈ బడ్జెట్ అనేది ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ఆకాంక్షలకు అనుగుణంగా తయారు చేయడంతో పాటు వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు వెళ్తామని సింధియా స్పష్టం చేశారు.

ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 606 దరఖాస్తులు స్వీకరణ

హైదరాబాద్, జూలై 23 జూలై 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్);:: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 606 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 108 , పౌరసరఫరాల శాఖ కు సంబంధించి 106 , విద్యుత్ శాఖ కు సంబంధించి 64, హౌజింగ్ కు సంబంధించి 115 దరఖాస్తులు, మైనారిటీ సంక్షేమం శాఖ కు సంబంధించి 38, ఇతర శాఖలకు సంబంధించి 175 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు దా.చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

నేను అగ్నిపర్వతంలా ఉన్నాను - బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్, జులై 23 :తాను అగ్నిపర్వతంలా ఉన్నానని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశమైంది. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ నేపథ్యంలో శాసనభలో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. మండలిలో బీఆర్ఎస్ పక్షనేతగా మధుసూదనాచారిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయ కక్షతోనే నా కుమార్తెను జైలులోపెట్టారట్టాని ఆరోపించారు.

సొంత బిడ్డ జైలులో ఉంటే కన్నతండ్రిగా బాధ ఉండదా? అంటూ ప్రశ్నించారు. క్లిష్ట పరిస్థితులు ఏమీ లేని.. ఇంతకంటే ఇబ్బందికర పరిస్థితుల్లో తెలంగాణను సాధించామని స్పష్టం చేశారు. నలుగురు ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ అధికారంలోకి రాలేదా? అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఎమ్మెల్యే బాగా ఎదుగుతారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు సాధించలేకపోయిందని.. పాలనపై దృష్టి పెట్టకుండా అభాసుపాలు చేసే పనిలోనే ఉన్నారని విమర్శించారు. శాంతిభద్రతలు ఎందుకు అదుపుతప్పుతున్నాయని నిలదీశారు. ఎక్కడో ఉన్న వారిని నేతలను చేస్తే పదవులు వచ్చాక పార్టీని వీడుతున్నారని.. పార్టీ వదిలి వెళ్లేవారిని గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని కేసీఆర్ స్పష్టం చేశారు.

కంటోన్మెంట్‌లో మంచి పేరు సంపాదించాలనే తాపత్రయం లాస్య నందితలో ఉండేది : ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్

హైదరాబాద్, జులై 23 :కంటోన్మెంట్‌లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన లాస్య నందిత.. తన నియోజకవర్గంలో మంచి పేరు సంపాదించాలనే తాపత్రయం, తపన ఆమెలో ఉండేదని ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ గుర్తు చేశారు. లాస్య నందిత మృతిపట్ల శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ మాట్లాడారు.

లాస్య నందిత మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. సాయన్న తన నియోజకవర్గం పేరుతోనే పిలవబడేవారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఆయన అందరితో మంచి సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తి. ఆయన బిడ్డలు కూడా ఎంతో చురుకుగా ప్రజాక్షేత్రంలో ఉండేవారు. ప్రజల మన్ననలు పొందారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అందరిని ప్రత్యక్షంగా కలిసి, మీ అందరి సహకారం, సూచనలు, సలహాలు కావాలని అడిగేది. నియోజకవర్గంలో మంచి పేరు సంపాదించాలని తపనతో ఉండేది ఆమె అని వివేకానంద్ గౌడ్ పేర్కొన్నారు.

నేను కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు సాయన్న సీనియర్ ఎమ్మెల్యే. హైదరాబాద్ పరిధిలోని మా 15 మంది ఎమ్మెల్యేల్లో వారు సీనియర్. ప్రభుత్వాన్ని ఈ విధంగా ప్రశ్నలు అడగాలి. ప్రజా సమస్యలు ఇలా లేవనెత్తాలని చెప్పి ప్రోత్సహించారు సాయన్న. సాయన్న ఎంతో అండగా ఉండేవారు. తనకు సాయన్న సహకారం అందించినట్లే నందితకు కూడా సహకారం అందించాలని అనుకున్నాం. కానీ ఆమె మరణించడం బాధాకరం. కవాడిగూడ కార్పొరేటర్‌గా గెలిచినప్పుడు కూడా ఆమె 150 మంది కార్పొరేటర్లతో కూడా మంచి పేరు సంపాదించుకున్నారు. జీహెచ్ఎంసీ జనరల్ బాడీ మీటింగ్‌లో కూడా లాస్య నందిత సేవలను గుర్తు చేసుకున్నారు. ఆమె ఎంతో అంకితభావంతో పని చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. బీఆర్ఎస్ పార్టీ తరపున ఆమె కుటుంబానికి అండగా ఉంటాం అని ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ స్పష్టం చేశారు.

నేటి కందం- నేటికీ అందం

తన హితమును తను గోరుచు
తన జాగ్రత్తలను తాను తగు పద్ధతిలో
తనరగ దీసికొనుటకీ
దినమున పండుగను జరుపి తీరగ వలయున్

(జూలై 24 స్వయం జాగ్రత్తలను తీసుకునే దినం..)

-రాధశ్రీ
సెల్:9494481210

మధ్యతరగతికి ఊతమిచ్చిన కేంద్ర బడ్జెట్ : అమితాబ్ కాంత్

న్యూఢిల్లీ, జులై 23 :నిర్మలమ్మ బడ్జెట్‌ను పురోగామి బడ్జెట్‌గా నీతిఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్ అభివర్ణించారు. కేంద్ర బడ్జెట్ ప్రగతిదాయకంగా, దీర్ఘకాలిక దృష్టితో రూపొందిందని ప్రశంసించారు. రాబోయే మూడు దశాబ్దాలకు ఈ బడ్జెట్ రోడ్‌మ్యాప్ అందించిందని అన్నారు. కీలకమైన ఉపాధి కల్పనపై బడ్జెట్ ప్రత్యేకంగా దృష్టిసారించడం అభినందనీయమని వ్యాఖ్యానించారు.

టూరిజం, ఎంఎస్ఎంఈ, స్టార్టప్‌లు, స్పేస్ వంటి భిన్న రంగాల ద్వారా ఉద్యోగాలను అందుబాటులోకి తీసుకురావడంపై దృష్టి సారించారని చెప్పారు. నగరీకరణ, నూతన పారిశ్రామిక కారిడార్‌లు, గ్రోత్ సెంటర్ల వృద్ధికి కీలకంగా మారతాయని తెలిపారు. ఇక మధ్యతరగతికి రూ. 17,500 వరకూ పన్ను ఆదా అవడం స్వాగతించదగిన పరిణామమని పేర్కొన్నారు. బడ్జెట్‌ను కేవలం పన్ను లాభాల కోణంలోనే చూడరాదని చెప్పారు.

ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఎలా ఊతమిస్తుందనే కోణంలో బడ్జెట్‌ను అంచనా వేయాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. భారత్ వృద్ధి చెందితే మధ్యతరగతి వృద్ధి చెందుతుందని, దేశం ఎదిగితే మధ్యతరగతి కూడా ఎదుగుతుందని పేర్కొన్నారు. అందుకే ఈ బడ్జెట్ దేశ వృద్ధికి ఊతమిస్తూ మధ్యతరగతికి ప్రయోజనం అందించే ప్రయత్నం జరిగిందని వివరించారు.

ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (జనితినీని ఃబీటణవబి 2025) సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్ సభలో ప్రవేశ పెట్టారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 8 నెలల కాలానికి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్మలమ్మ తాత్కాలిక బడ్జెట్ ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. ఇక కేంద్రంలో మరోసారి మోదీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇవాళ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

డబ్బులతో జబ్బులు- కరెన్సీ కాలుష్యము

ఆదిమానవుడు తనకు అవసరమైన సరుకులు పొందడానికి "వస్తు మార్పిడి" పద్ధతి ద్వారా సమకూర్చుకునే వాడు. కాలక్రమంలో నరుడు తన సౌలభ్యం కోసమంటూ కొన్ని వేల సంత్సరాలుగా కరెన్సీ నోట్లు, నాణాలను ప్రవేశపెట్టి వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్నాడు. మానవుడి జీవితంలో కరెన్సీ అతి ప్రధాన భాగమైంది. అనునిత్యం కరెన్సీని తప్పక వాడే పరిస్థితి వచ్చింది. ప్రతి రోజు కరెన్సీ చేతులు మారడం అనివార్యమైంది. ప్రపంచ దేశాల్లో అన్ని వర్గాల ప్రజలు కరెన్సీ నోట్లను, నాణాలను తమ తమ స్థాయిలను బట్టి వినియోగిస్తున్నారు. అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలన్నింటిలో కరెన్సీ కాలుష్యము పెనుప్రమాదంగా మారుతోంది. ముఖ్యంగా అధిక జనాభాగల ఇండియాతో పాటు ఇతర పేద దేశాల్లో దీని ప్రతికూల ప్రభావం ఎక్కువగా ఉంది.

కరెన్సీ కాలుష్యం అంటే..!

కరెన్సీ నోట్లను పేపర్, కాటన్ లేదా ప్లాస్టిక్‌లతో తయారుచేస్తున్నారు. నాణాలు మాత్రం మిశ్రమ లోహాలతో తయారవుతాయి. కరెన్సీ వివిధ వర్గాల ప్రజల చేతులు మారినపుడు ఒకరి నుండి మరొకరికి వ్యాధికారక సూక్ష్మజీవులు చేరే ప్రమాదం ఎదురవుతోంది. అపరిశుభ్ర వాతావరణం, చేపల మార్కెట్, మటన్ చికెన్ మార్కెట్, దుమ్ము దూళిలో పనిచేసే వారు, రోడ్ల వెంట అమ్మకాలు జరిపే దుకాణాదారులు, ఆసుపత్రి పరిసరాలు, మునిసిపాలిటీ కార్మికులు మె?దలగు వారి చేతుల మీదుగా కరెన్సీ మారితే, హానికారక సూక్ష్మజీవులు వ్యాపించి అనేక అనారోగ్యాలకు కారణం కావచ్చనే వాస్తవం విస్మయాన్ని కలుగచేస్తోంది. సూక్ష్మజీవులతో కరెన్సీ కలుషితం కావటానికి కారణాలుగా దగ్గులు, తుమ్ములు, లాలాజలంతో నోట్ల లెక్కింపు, అపరిశుభ్ర ప్రదేశాల్లో పెట్టడం, అనేక రోజులు దాచి ఉంచటం, అవగాహనాలోపం లాంటి అంశాలను చెప్పవచ్చు. అపరిశుభ్రత, గాలిలో తేమ, ఉష్ణోగ్రత, అతినీలలోహిత కిరణాలు, గాలి నాణ్యత, సూక్ష్మజీవులు జీవించే కాలం లాంటివి కూడా కరెన్సీ కాలుష్యాన్ని ప్రభావితం చేస్తాయి. కొన్ని సూక్ష్మజీవులు అతిశీతల, అతి ఉష్ణోగ్రతలను కూడా తట్టుకొనుటతో సమస్య తీవ్రత రెట్టింపు అవుతున్నది.

కరెన్సీ కాలుష్యానికి కారణాలు:

కరెన్సీ కాలుష్యానికి కారణమైన సూక్ష్మజీవుల్లో వ్యాధికారక బ్యాక్టీరియా, వైరస్, ఫంగి, ఈస్ట్ మె?దలగు పరాన్నజీవులు, కొన్ని రసాయనాలు వస్తాయి. కాటన్, పేపర్ కరెన్సీ, నాణాల ద్వారా ఈ కాలుష్య వ్యాప్తి మరింత ఎక్కువగా ఉంటుంది. తక్కువ విలువగల నోట్లు, నాణాల (5-,10-, 20-, 50-, 100-) వాడకం అధికంగా ఉండటం వల్ల కరెన్సీ కాలుష్యం వేగంగా వ్యాపిస్తుంది. మార్కెట్‌లో తిరుగుతున్న కరెన్సీలో 60 నుండి దాదాపు 100 శాతం కాలుష్యానికి గురికావటం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. వివిధ దేశాలలో జరుగుతున్న పరిశోధనల ఫలితాలను బట్టి దాదాపు 93 రకాలైన వ్యాధికారక సూక్ష్మజీవులు కరెన్సీ ద్వారా వ్యాపిస్తున్నాయని విదితమయ్యింది. భోపాల్ నగరంలో జరిగిన పరిశోధనల్లో 94% కరెన్సీ కలుషితమైందని రుజువైంది. కరెన్సీలోని ఈ సూక్ష్మజీవులు కొన్ని గంటలు, రోజులు, నెలలు జీవిస్తున్నందున మన ఆరోగ్యం ప్రమాదంలో చిక్కుకోబోతున్నది.

కరెన్సీ కాలుష్య కారణ సూక్ష్మజీవులు:

ముఖ్యమైన వ్యాధికారక బ్యాక్టీరియాలో ఎంటెరోబాక్ఇట ీరియేసీ, వైబ్రోకలరో, బాసిల్లస్ యస్పి, స్టఫైలోకోకస్ యస్పి, మైకోబాక్టీరియమ్ ట్యుబర్‌క్యులోసిస్, మైక్రోకోకస్ యస్పి, కొరినెబాక్టీరియమ్ యస్పి, స్ట్రెప్టోకోకస్ యస్పిపి, ఎస్‌చెరీసియా కోలి, క్లిబ్సియెల్లా యస్పిపి, సూడోమెనాస్ ఆరుజినోసా, సాల్మెనెల్లా కలరోసిస్, యస్. ఆరెస్ లాంటివి వస్తాయి. వ్యాధికారక వైరస్‌లలో కరోనా, కాగ్సాకీ, ఇన్‌ఫ్లుయెంజా, రీనో, అస్ట్రో, హెచ్‌ఏవి, పోలియో, రోటా, హెర్పస్ వైరస్ లాంటివి గుర్తించబడినవి.

ఈ వ్యాధికారక సూక్ష్మ జీవుల వ్యాప్తితో జ్వరం, ఫుడ్ పాయిజన్, మూత్ర, జీర్ణనాళ, శ్వాసకోశ, చర్మ వ్యాధులు వస్తాయి. విరోచనాలు, వాంతులు, న్యూసియా సర్వసాధారణంగా కనిపిస్తాయి. న్యుమోనియా, ఇమ్యూన్ వ్యవస్థపై ప్రభావం గమనించబడింది. వీటిలో కొన్ని సూక్ష్మజీవులు ఆంటిబయాటిక్ మందులకు కూడా లోంగకుండా నిరోధకతను కలిగి ఉన్నాయి.

కరెన్సీ కాలుష్య కట్టడి మార్గాలు:

కరెన్సీ కాలుష్యాన్ని తగ్గించుటకు అనేక చర్యలు తీసుకోవల్సిన సమయం ఆసన్నమైందని గమనించాలి. కరెన్సీ వాడకాన్ని తగ్గించి ఆన్‌లైన్‌లో లేదా ఎటీ కార్డులు వాడుతూ నగదు బదిలీ చేయడాన్ని ప్రోత్సహించాలి. పాత కరెన్సీని దఫాల వారీగా శుభ్రపరచాలి (బబివతీతిశ్రీతిబజీబితినీని). అతిపాత నోట్లను మార్కెట్ నుండి తొలగించాలి. కాటన్, పేపర్ నోట్లకు బదులుగా ప్లాస్టిక్ కరెన్సీని ప్రవేశపెట్టాలి. ఉగ్రవాదులు కరెన్సీని కలుషితం చేసే అవకాశాన్ని తోసిపుచ్చరాదు. కరెన్సీ ముట్టుకున్న ప్రతిసారి చేతులను సబ్బుతో శుభ్రపరచు కోవాలి. నోట్లు లెక్కించినపుడు ఉమ్మి వాడరాదు. షూ, సాక్స్, కార్పెట్ లాంటి అపరిశుభ్ర ప్రదేశాల్లో కరెన్సీని దాయరాదు. నాణాలు లేదా నోట్లను నోట్లో పెట్టుకొనుట అతి ప్రమాదకరం. పిల్లలను కరెన్సీకి దూరంగా ఉంచాలి.

అధిక జనాభా, పేదరికం, నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్న మన దేశంలో కరెన్సీ కాలుష్యం మరో ప్రమాదంగా మారక పూర్వమే మేల్కొని తగు చర్యలు తీసుకుంటూ అభివృద్ధి పథంలో పయనించేందుకు అందరిలో అవగాహన కలిగిస్తూ ముందుకు సాగుదాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

265వ రాజ్యసభ సమావేశాల్లో చైర్మన్ ప్రారంభోపన్యాస పాఠం

న్యూఢిల్లీ, జులై 23 :ఆరు దశాబ్దాల తర్వాత వరుసగా మూడో సారి అధికారంలో ఉన్న, కొత్తగా ఎన్నికైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న తొలి బడ్జెట్ నేపథ్యం లో ఈ 265వ రాజ్యసభ సమావేశాలు ముఖ్య ఘట్టంగా నిలవబోతున్నాయి.

గౌరవనీయ సభ్యులారా, పక్షపాత ప్రయోజనాలకు అతీతంగా దేశానికి సేవ చేయాలన్న సంకల్పంతో శాంతియుత చర్చలతో రాజకీయ పంథా ప్రామాణికతకు నిదర్శనంగా నిలవడం ద్వారా ఈ ఆగస్టు సభ ఆశించిన స్థాయిలో దేశానికి నేతృత్వం మహిస్తుందన్న విశ్వాసం నాకుంది.

మన రాజకీయాల్లో వేడిని తగ్గించాల్సిన ఆవశ్యకత ఉందన్నది కాదనలేని అంశం. ఈ సభ పార్లమెంటరీ సంప్రదాయాల అత్యున్నత ప్రమాణాలు, ఔచిత్యం, ప్రొటోకాల్ ను ప్రతిబింబించాలి. అతిపెద్ద మన ప్రజాస్వామ్యంలో, బయట కూడా చట్టసభలకు అది ప్రేరణగా ఉంటుంది. ప్రపంచం మనవైపు చూస్తోంది. ఆ అంచనాలను అందుకుందాం.

గౌరనీయ సభ్యులారా, జాతి ప్రయోజనాల కోసం సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ సభా వ్యవహారాలు ఉన్నతమైన, నిశ్చితమైన చర్చలతో సాగుతాయని నేను ఆశిస్తున్నాను.

బలమైన పార్లమెంటరీ చర్చలకు సానుకూలమైన వాతావరణాన్ని పెంపొందిస్తూ, దేశానికి ఆదర్శంగా నిలిచేలా 'సంభాషణ, చర్చ, ఆలోచన, వాదన' సూత్రాలను నిలబెట్టుకుందాం.

గౌరవనీయ సభ్యులారా, మరో ముఖ్యమైన, సంబంధిత అంశాన్ని మీ దృష్టికి తేవాలనుకుంటున్నాను ? చైర్మన్ కు సభ్యుల సూచనలు చాలా సార్లు; ఒక్కోసారి చైర్మన్ కన్నా ముందే ప్రజల్లోకి వెళ్తాయి. ప్రజల దృష్టిని ఆకర్షించడానికి ఇలాంటి అనుచిత పద్ధతులు అవలంభించకపోవడం మంచిది.

గౌరవనీయ సభ్యులారా, భారత్ కు అతీతంగా మనం సాధించగలిగేది ఏదీ లేదు. పక్షపాత ప్రయోజనాలను పక్కనపెట్టి, జాతి ప్రయోజనాలకు తొలి ప్రాధాన్యమివ్వడానికి కట్టుబడి ఉందాం. అందుకోసం ఈ ప్రజాస్వామ్య దేవాలయానికి మించిన ప్రదేశం ఏదీ లేదు. ప్రజానంక్షేమం కోసం కలిసికట్టుగా పనిచేయడానికి అందరం కట్టుబడి ఉందాం.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీని అభినందిస్తూ లగ్జెంబర్గ్ ప్రధాని ఫోన్ కాల్

న్యూఢిల్లీ, జులై 23 :ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తో లగ్జెంబర్గ్ గ్రాండ్ డచీ ప్రధాన మంత్రి శ్రీ ల్యూక్ ఫ్రీడెన్ సోమవారం టెలిఫోన్ లో మాట్లాడుతూ, వరుసగా మూడో సారి ప్రధానిగా ఎన్నికైన శ్రీ నరేంద్ర మోదీ ని అభినందించారు.

దీనికి స్పందిస్తూ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఇరు దేశాల మధ్య ఉన్న బహుముఖ సహకారానికి మరింత శక్తి, మరింత జోరు తోడవుతుందన్న ఆశాభావాన్ని శ్రీ నరేంద్ర మోదీ వ్యక్తం చేశారు.

వాణిజ్యం, పెట్టుబడి, స్థిరమైన ఆర్థిక సాయం, తయారీ, ఆరోగ్యం, అంతరిక్షం, ఉభయ దేశాల ప్రజల మధ్య పరస్పర సంబంధాలు సహా విభిన్న రంగాలలో ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టపరచే దిశలో పని చేయాలన్న తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఉక్రెయిన్ లో సంఘర్షణ సహా ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకొన్నారు. ఉక్రెయిన్ సంఘర్షణను సమాప్తం చేసే, శాంతి, స్థిరత్వాలను త్వరితగతిన పునరుద్ధరించే దిశలో భారతదేశం పోషిస్తున్న పాత్రను ప్రధాని శ్రీ ఫ్రీడెన్ ప్రశంసించారు.

గ్రాండ్ డ్యూక్ శ్రీ హెన్రీ, ప్రధాన మంత్రి శ్రీ ఫ్రీడెన్ లను భారతదేశంలో పర్యటించవలసిందిగా ప్రధాన మంత్రి ఆహ్వానించారు

తరచూ సంప్రదింపులు జరుపుతుండాలని ఇద్దరు నేతలు అంగీకరించారు.

పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కావడాని కన్నా ముందు ప్రసార మాధ్యమాలను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జులై 23 :ఈ సందర్భంగా ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, అరవై సంవత్సరాల తరువాత ఒక ప్రభుత్వం వరుసగా మూడో సారి అధికారంలోకి వచ్చిందన్న వాస్తవాన్ని గమనిస్తే గర్వంగా ఉందని పునరుద్ఘాటించారు. మూడో సారి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం బడ్జెటును సమర్పించడాన్ని దేశ ప్రజలు ఒక గొప్ప సన్నివేశంగా చూస్తున్నారని ప్రధాన మంత్రి అన్నారు. అమృత కాలంలో ఈ బడ్జెట్ ఒక మైలురాయి వంటి బడ్జెటు అని ప్రధాన మంత్రి అన్నారు. కొంత కాలంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం పాటుపడుతోందని ఆయన అన్నారు. "ఈ బడ్జెటు ప్రస్తుత ప్రభుత్వానికి రాబోయే అయిదేళ్ళలో దిశానిర్దేశం చేస్తుంది, ఇది 2047 కల్లా వికసిత్ భారత్ కలను పండించుకోవడానికి ఒక బలమైన పునాదిని వేస్తుంది" అని ఆయన అన్నారు.

భారతదేశం గత మూడు వరుస సంవత్సరాలలో సుమారు 8 శాతం వృద్ధిని సాధిస్తూ ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా నిలచిందని ప్రధాన మంత్రి ప్రముఖంగా ప్రకటించారు. ప్రస్తుతం సానుకూల దృక్పథం, పెట్టుబడి, పనితీరుల వల్ల అవకాశాలు శిఖర స్థాయిలో ఉన్నాయని ఆయన అన్నారు.

రాజకీయ పక్షాలన్నిటి మధ్య సమరాలు పూర్తి అయిన తరువాత, పౌరులు ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు కాబట్టి లోక్ సభ ఎన్నికలు ముగియడంతోనే ఇక పార్లమెంటు సభ్యులంతా కలసికట్టుగా రాబోయే అయిదు సంవత్సరాలలో దేశం కోసం పోరాడాలని ప్రధాన మంత్రి కోరారు. రాజకీయ పక్షాలు వాటి రాజకీయాల కన్నా మిన్నగా ఎదగాలని, గౌరవనీయమైన పార్లమెంటు వేదికను ఉపయోగించుకొంటూ రాబోయే నాలుగున్నర ఏళ్ళ లో దేశ ప్రజలకు సేవ చేయడానికి కట్టుబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "జనవరి 2029 లో ఎన్నికల సమరాంగణానికి వెళ్ళండి, అప్పటివరకు దేశం, దేశంలో పేదలు, రైతులు, మహిళలు, ఇంకా యువజనులు.. వీరికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాల"ని ఆయన ఉద్బోధించారు. వికసిత్ భారత్ ను 2047 నాటికి ఆవిష్కరించాలన్న కలలను, సంకల్పాలను నెరవేర్చుకోవడానికి సర్వశక్తులొడ్డి కృషి చేయడం జరుగుతుందని కూడా ఆయన అన్నారు.

కొన్ని రాజకీయ పక్షాల నకారాత్మక దృక్పథం కారణంగా పార్లమెంటు సభ్యులలో అనేక మందికి వారి అభిప్రాయాలను, వారి నియోజక వర్గాలకు సంబంధించిన అంశాలను సభలో వెల్లడించేందుకు ఎలాంటి అవకాశం దొరకకపోవడం శోచనీయమని ప్రధాన మంత్రి అన్నారు. సభ్యులందరికీ, ప్రత్యేకించి మొట్టమొదటి సారిగా సభ్యులుగా వచ్చిన వారికి వారి వారి ఆలోచనలను తెలియజేసే అవకాశాలను ఇవ్వండంటూ అన్ని రాజకీయ పక్షాలకు ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు. ఎన్నికైన ప్రభుత్వంతో పాటు పార్లమెంటులో ప్రధాన మంత్రి చేసే ప్రసంగానికి అడ్డు పడేందుకు జరుగుతున్న ప్రయత్నాలను గురించి శ్రీ నరేంద్ర మోదీ ప్రజలకు గుర్తు చేశారు. "ప్రజాస్వామిక సంప్రదాయాలలో ఈ ధోరణికి తావు లేద"ని ప్రధాన మంత్రి స్పష్టంచేశారు.

దేశానికి సేవ చేయడం కోసం ప్రజలు వారి తీర్పును ఇచ్చారే గాని రాజకీయ పక్షాల కార్యాచరణ కోసం కాదు అని పార్లమెంటు సభ్యులకు ప్రధాన మంత్రి గుర్తు చేశారు. "ఈ సభ రాజకీయ పక్షాల కోసం ఉద్దేశించింది కాదు, ఈ సభ దేశం కోసం ఏర్పాటైంది. ఇది పార్లమెంటు సభ్యులకు సేవ చేయడం కోసం ఉద్దేశించింది కాదు, ఈ సభ భారతదేశంలో 140 కోట్ల మంది పౌరులకు సేవ చేయడానికి ఏర్పడింది'' అని ఆయన నొక్కి చెప్పారు. పార్లమెంటు సభ్యులు అందరూ ఫలప్రదమైన చర్చలకు వారి వంతుగా తోడ్పడుతారన్న నమ్మకాన్ని ప్రధాన మంత్రి వ్యక్తం చేస్తూ, తన ప్రసంగాన్ని ముగించారు. దేశానికి దానిని ముందుకు తీసుకు పోయేటటువంటి సకారాత్మకమైన ఆలోచనలు కావాలి అని ప్రధాన మంత్రి అన్నారు. "భిన్నమైన వైఖరితో కూడిన ఆలోచనలు చెడ్డవి కాదు, కానీ ప్రతికూలమైన ఆలోచనలు అభివృద్ధికి అడ్డు నిలుస్తాయి" అని ఆయన అన్నారు. సామాన్య పౌరుల స్వప్నాలను, మహత్వాకాంక్షలను పండించడానికి ఈ ప్రజాస్వామ్య దేవాలయాన్ని వినియోగించుకొంటారన్న విశ్వాసాన్ని ప్రధాన మంత్రి వ్యక్తం చేస్తూ, తన ప్రసంగాన్ని ముగించారు.

మదనపల్లిలో పోలీసుల దూకుడు ..కీలక సూత్రధారుల కోసం అన్వేషణ

అమరావతి, జులై 23 :మదనపల్లి పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో అనుమానస్పద అగ్ని ప్రమాదంపై దర్యాప్తు మమ్మరంగా సాగుతోంది. గతంలో ఇక్కడ పని చేసిన ఆర్డీవో ఎంఎస్ మురళి,ప్రస్తుతం బదిలీపై వెళ్లిన హరి ప్రసాద్, ఉద్యోగి గౌతమ్ తేజను సీఐడీ చీఫ్ రవి శంకర్ అదుపులోకి తీసుకున్నారు. మదనపల్లి డీఎస్పీ కార్యాలయానికి తరలించారు. ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. మరికొంత మంది అనుమానిత అధికారులనూ మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. ఈఘటన ఓ కుట్రగానే అధికారులు భావించి దర్యాప్తు జరుపుతున్నారు.

ఈ కుట్ర వెనక అధికారులు, నాయకులు హస్తం తేల్చేపనిలో పడ్డారు.. మదనపల్లి పట్టణంలోని వైసీపీ పార్టీకి చెందిన ఓ రైస్ మిల్లర్ మాధవరెడ్డి ఇంటికి పోలీసులు వెళ్లారు.. ఇంట్లోకి వెళ్లిన పోలీసులకు ఆశా భంగం తప్పలేదు. మాధవరెడ్డి లేడని పోలీసుల విచారణలో వెల్లడయింది..దీంతో పోలీసుల అనుమానం మరింత బలపడింది. ఈ ఘటన వెనక మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బినామీ గా పేరు పొందిన రైస్ మిల్ మాధవరెడ్డి హస్తం ఉన్నట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు.. పరారీలోని రైస్ మిల్ యజమాని మాధవరెడ్డి కోసం పోలీసు వర్గాలు గాలిస్తున్నారు.. మరోవైపు ఈఘటన గురించి సీఐ, డీఎస్పీ ప్రసాద్ రెడ్డికి , ఎస్పీకి సమాచారం ఇవ్వక పోవటంపైనా అనుమానం వ్యక్తం చేస్తూ సీఐడీ బృందం విచారిస్తోంది.

విద్యుత్ షాక్‌తో ముగ్గురు యువకులు మృతి

అమరావతి, జులై 23 :విద్యుత్ షాక్ తో ముగ్గురు యువకులు మృతిచెందిన విషాద ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని కనిగిరి మండలం పునుగోడులో ఈ ఘటన జరిగింది.బైక్ పై ముగ్గురు యువకులు వెళ్తుండగా.. విద్యుత్ వైర్ తెగి వారిపై పడడంతో వారు విద్యుత్ షాక్ తో చనిపోయారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

పంచాయితీ నిధుల మాయంపై విచారణ కమిషన్ - పవన్ కల్యాణ్

న్యూఢిల్లీ, జులై 23 :భవిష్యత్తులో కూడా అమరావతినే రాజధాని ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? అందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో మరింత ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. అందుకు తాము సంపూర్ణంగా మద్దతు ఇస్తామని తెలిపారు.. గవర్నర్ పసంగానికి ధన్య వాద తీర్మానంపై నేడు అసెంబ్లీలో ఆయన ప్రసంగిస్తూ, తనకు ప్రత్యర్థి అయినప్పటికీ వైఎస్ రాజశేఖరరె చేసిన మంచి పనులను పొగిడారని, అదీ చంద్రబాబు వ్యక్తిత్వమని కొనియాడారు. రాజకీయాల్లో ఆయనకు ఉన్న సుదీర్ఘ అనుభవంతో మాబోటి వాళ్ళు కూడా నేర్చుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. ఆయన పాలన ఈ రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఇదే సమయంలో.. ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధి కోసం రూ.15 వేల కోట్లు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు కూటమి పక్ష నేతలు, కార్యకర్తలు ఓ హెచ్చరిక జారీ చేశారు. ఎవరైనా తప్పులు చేస్తే అది కూటమి ప్రభుత్వానికి ఇబ్బంది అవుతుందని అన్నారు. చివరికి జనసేన పార్టీకి చెందిన కార్యకర్తలైనా సరే.. తప్పు చేస్తే వారిని వదులుకోవడానికి కూడా తాను వెనుకాడనని తెగేసి చెప్పారు. ఎవరు తప్పు చేసినా తాము శిక్ష వేస్తామనే సంకేతం ప్రజలకు వెళ్లాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. చంద్రబాబు అనుభవం ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణానికి ఉపయోగపడుతుందని.. అందుకు తాము తప్పనిసరిగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

పంచాయితీ నిధులను బొక్కేశారు

అంతకుముందు శాసన మండలి సభ్యులు అడిగిన 14వ, 15వ ఆర్థిక సంఘం పంచాయతీలకు విడుదల చేసిన దాదాపు రూ.9 వేల కోట్ల గ్రాంట్లను ప్రభుత్వం దారి మళ్ళించిన విషయం వాస్తవమేనా ?? ప్రశ్నకు అవునని సమాధానం చెప్పారు. గత వైసీపీ పాలనపై కూడా నిప్పులు చెరిగారు. పంచాయితీలకు కేంద్రం సకాలంలో నిధులిచ్చినా .. గత ప్రభుత్వం వాటిని బదలాయించలేదని ఆరోపించారు.

పంచాయతీ నిధులను పంచాయతీలకే వాడాలని అన్నారు. కేంద్రం నుంచి నిధులు పంచాయతీలకు వస్తాయన్నారు. రూ. 9098 కోట్ల నిధులు మార్చికి విడుదల కావాల్సి ఉండగా ఇంకా నిధులు విడుదల కాలేదని ఆ నిధులు విడుదలకు సంబంధించి అధికారులతో కూర్చుని చర్చిస్తామని అన్నారు.

రూ. 7518 కోట్లు ఇప్పటిదాకా పంచాయతీ రాజ్ ఇనిస్టిట్యూషన్స్ కి విడుదల చేశారని.. 8 సార్లు ఇప్పటివరకు నిధులు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. కేంద్రం నుంచి పంచాయతీలకు వచ్చిన నిధులు పంచాయతీలకి ఎప్పుడూ ఆలస్యంగానే వెళ్లాయన్నారు. కేంద్రం నుంచి సమయానికి నిధులు రాష్ట్రానికి వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఐదుసార్లు పంచాయతీకి నిధులు ఇవ్వడంలో ఆలస్యం చేసిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రూ. 1100 కోట్లు పెనాల్టీ కేంద్రానికి కట్టిందన్నారు. పంచాయతీ సర్పంచుల అనుమతి లేకుండా రూ. 2165 కోట్ల నిధులు డిస్కంలకు గత ప్రభుత్వం కట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీరాజ్ శాఖలో జరిగిన అవినీతిపై కమిషన్ వేసే ఆలోచనలో ఉన్నామన్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖలో ఎంత మేరా అవినీతి జరిగిందో దర్యాప్తు చేస్తున్నామన్నారు. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ అధికారులు కూడా రాష్ట్ర పంచాయతీలకు వచ్చి విచారణ చేశారన్నారు.

కాంట్రాక్ట్ సిబ్బందికి రూ.30 లక్షల ప్రమాద బీమా..

హైదరాబాద్, జులై 23 :సింగరేణిలో పనిచేస్తున్న దాదాపు 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు కంపెనీ ప్రమాద బీమా కల్పించనుంది. ఈ మేరకు చైర్మన్, ఎండీ ఎన్.బలరాం ప్రకటించారు. కాంట్రాక్టు ఉద్యోగులకు రూ.30 లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. సింగరేణి భవన్ లో మంగళవారం సాయంత్రం ఆయన కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమంపై సంస్థ డైరెక్టర్లు, ఏరియా జీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబ సభ్యుల సామాజిక, ఆర్థిక భద్రత చర్యల్లో భాగంగానే ఈ ప్రమాద బీమా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రమాద బీమా వర్తించాలంటే ప్రతి కాంట్రాక్ట్ ఉద్యోగికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లో జీతం ఖాతా ఉండాలని ఈ విషయమై సంబంధిత కాంట్రాక్టర్ల ద్వారా వారికి అవగాహన కల్పించాలని ఏరియా జీఎంలను ఆదేశించారు.

ఇక, ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా సింగరేణి ఉద్యోగులకు ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకుల ద్వారా కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. అలాగే కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి ఊఆఆఅతో ఒప్పందం చేశామని కాంట్రాక్టు కార్మికులకు 30 లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తింపజేసేందుకు కృషి చేశామన్నారు. అలాగే ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా కాంట్రాక్టు ఉద్యోగులకు రూ.50 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం వర్తింపజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.

సింగరేణి ఆస్పత్రుల్లో కాంట్రాక్టు కార్మికులకు వైద్యసేవలు అందిస్తున్నామని, అయితే వారి కుటుంబ సభ్యులు, పిల్లలకు కూడా ఆరోగ్య సేవలు అందించే విషయమై ఈఎస్ఐ (ఎంప్లాయీ స్టేట్ ఇన్సూరెన్స్) ఆస్పత్రుల ఉన్నతాధికారులతో సంప్రదింపులు కొనసాగిస్తున్నామన్నారు. ముందుగా కొత్తగూడెం, సింగరేణి థర్మల్ పవర్ స్టేషన్ (ఎస్‌టీపీపీ)లోని ఈఎస్ఐ ఆసుపత్రుల ద్వారా కాంట్రాక్ట్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తున్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల జీతం, పీఎఫ్, సీఎంపీఎఫ్ చెల్లింపులు సకాలంలో జరిగేలా మస్టర్లను వెబ్ అప్లికేషన్ ద్వారా నమోదు చేసే ప్రక్రియ కూడా జరుగుతోందని వివరించారు. వచ్చే నెల మొదటి వారం నుంచి ఈ ప్రక్రియను అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

ప్రతిపక్ష నేత హోదా కోసం.. ఏపీ హైకోర్టుకు జగన్

అమరావతి, జులై 23 :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కేవలం 11సీట్లే వచ్చాయి. దాంతో ఆ పార్టీకి విపక్ష హోదా లభించే అవకాశాలు లేవు. అయితే, తనకు ప్రతిపక్ష నేత హోదా కల్పించాలంటూ వైసీపీ అధినేత జగన్ కోరుతుండగా? కూటమి ప్రభుత్వం నుంచి దీనిపై నిర్ణయం వెలువడలేదు.

ఈ నేపథ్యంలో, జగన్ ఇవాళ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనకు ప్రతిపక్ష నేత హోదా కల్పించేలా అసెంబ్లీ స్పీకర్ ను ఆదేశించాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విపక్ష నేత హోదా కోసం లేఖ రాసినా పట్టించుకోవడం లేదని జగన్ ఆరోపించారు.

'నాడు నేడు' అవినీతిపై విచారణ ... నారా లోకేష్

అమరావతి, జులై 23 :వైసీపీ హయాంలో చేపట్టిన 'నాడు నేడు' కార్యక్రమం పనుల్లో భారీగా అవినీతి జరిగినట్టు అనుమానిస్తున్న ఏపీలోని కూటమి ప్రభుత్వం దానిపై విచారణ చేయాలని నిర్ణయించింది. నేటి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ స్కూళ్ల అభివృద్ధి కోసం జగన్ ప్రభుత్వం చేపట్టిన 'నాడు నేడు' కార్యక్రమంలో భారీగా అవినీతి జరిగిందని, స్కూళ్ల అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నారని, దీనిపై విచారణ చేపడతామని తెలిపారు.

వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యావిధానంలో కొత్త విధానం తీసుకొస్తామని, కేజీ న

అధికారులు అప్రమత్తంగా ఉండాలి- ఆర్డీవో దామోదర్

ఖమ్మం, జులై 23: ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 51.6 అడుగులకు చేరుకుంది. బూర్గంపాడు మండలంలో లోతట్టు ప్రాంతాలు నీరు చేరడంతో వరద ప్రాంతాల్లో భద్రాచలం ఆర్డీవో దామోదర్ పర్యటించారు.

బూర్గంపాడు మండల కేంద్రంలో పలు ఇండ్లలోకి వరదనీరు చేరడంతో అధికారులు అప్రమత్తమై ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు చర్యలు వేగం చేయాలన్నారు.

మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి వసతుల గురించి వరద బాధితులను అడిగి తెలుసుకున్నారు. సారపాక నాగినేనిప్రోలు మోతే ఇరవెండి గ్రామాల్లో పర్యటించి అక్కడున్న పరిస్థితులను గ్రామస్తులను తహసీల్దార్ ముజాహిద్ ని అడిగి తెలుసుకున్నారు. వరద పెరుగుదలపై అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ముంపు ప్రాంత ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు. ముంపు ప్రాంత ప్రజలు కూడా అధికారులకు సహకరించాలి కోరారు. ఆయన వెంట తహసీల్దార్ ముజాహిద్, మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి, రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

బొగత జలపాతం లోయలో పడి.. యువకుడు మృతి

వరంగల్, జులై 23 :ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చికుపల్లి బోగత జలపాతం లోయలో పడి యువకుడు మృతిచెందిన సంఘటన మంగళవారం జరిగింది. వరంగల్ జిల్లా ఏనుమాముల మార్కెట్ సుందరయ్య నగర్ గ్రామానికి చెందిన బొనగాని జస్వంత్ (19) అనే యువకుడు తన తోటి మిత్రులైన సాయి కిరణ్, నాగేంద్ర, సుశాంత్ వంశీ గౌస్ కలిసి చీకుపల్లి బొగతను సందర్శించడానికి వచ్చారు.

బొగత అందాలను తిలకించిన వీరు బొగతలో ఇలా స్నానం చేసేందుకు దిగారు.. వరద ఉద్ధృతి ఎక్కువగా ఉండడంతో జస్వంత్ నీటమునిగి గల్లంతయ్యాడు ఈ విషయం తెలుసుకున్న వెంకటాపురం సీఐ బండార్ కుమార్, వెంకటాపురం ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టగా? యువకుడి మృతదేహం లభ్యమైనది. ఈ యువకుడు వాగ్దేవి కళాశాలలో బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. తోటి మిత్రులతో కలిసివచ్చి కానరాని లోకాలకు వెళ్లిపోవడంతో స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

కుప్పంకు పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు కల్పిస్తాం : నారా భువనేశ్వరి



అమరావతి, జులై 23 :కుప్పంకు పరిశ్రమలు తెచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. నాలుగు రోజుల పాటు కుప్పం నియోజకవర్గ పర్యటన నిమిత్తం మంగళవారం ఆమె విచ్చేశారు. మొదట శాంతిపురం మండలం వెంకటాపురంలో నారా భువనేశ్వరికి ఘన స్వాగతం పలికారు. అనంతరం గుడుపల్లి మండలం కుమ్మగుట్టపల్లి గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగత ఏర్పాట్లతో పాటు విశేష ఆహ్వానం పలికారు.

గత ఎన్నికల్లో ప్రచారంలో నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో అత్యధికంగా మెజార్టీ తెచ్చే గ్రామాన్ని దత్తత తీసుకొంటానని తెలియజేయడంతో మంగళవారం ఆమె కమ్మగుట్ట పల్లి బూత్ అత్యధిక మెజార్టీ రావడంతో ఆ గ్రామాన్ని దత్తత తీసుకొనేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ? కుప్పంలో చంద్రబాబుని భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కమ్మగుట్ట పల్లి గ్రామంలోని మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. రాష్ట్రంలో జరిగిన అకృత్యలకు, దౌర్జన్యలను చుసిన మహిళలు కసితో టీడీపీకి ఓటేసి గెలిపించారని తెలిపారు. అలాంటి మహిళలకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని నారా భువనేశ్వరి తెలిపారు.

అదేవిధంగా ప్రతి మహిళకు అండగా ఉండి స్వశక్తితో ఎదిగేలా అన్ని విధాలా ఉపాధి కల్పన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. నిరుద్యోగులు బయట ప్రాంతాలకు ఉద్యోగం కోసం వెళ్లకుండా కుప్పంలోనే పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చూడటమే కాకుండా వారు పదిమందికి ఉపాధి కల్పించేలా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో భూములు అన్యాక్రాంతం కావడంతో అనేక భూసమస్యలు వస్తున్నాయని వాటికి సత్వర పరిస్కారం చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ తన బిడ్డ లాంటి వారని వారి ఎదుగుదల కోసం ఎంతవరకైనా పోరాడాతానని ఆమె అన్నారు.

దత్తత తీసుకున్న రెండు గ్రామాలతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రితో కొట్లాడైనా కుప్పం నియోజకవర్గంను కనీవినీ ఎరుగని రితిలో అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకొంటామని నారా భువనేశ్వరి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఇంచార్జి మునిరత్నం, డా.సురేష్ బాబు, మండల అధ్యక్షులు బాబు నాయుడు, మునిసిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

ఎం 2 ఎం రంగంలో క్లిష్టమైన సేవలు, ఎం 2 ఎం సిమ్‌ల యాజమాన్య బదిలీ సంబంధిత సమస్యలు' అనే అంశంపై ఒక సంప్రదింపులు

న్యూఢిల్లీ, జులై 23 :టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) 24.06.2024న 'ఎం 2 ఎం రంగంలో క్లిష్టమైన సేవలు, ఎం 2 ఎం సిమ్‌ల యాజమాన్య బదిలీ సంబంధిత సమస్యలు' అనే అంశంపై ఒక సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసింది. ఈ సంప్రదింపుల పత్రంలో ప్రస్తావించిన అంశాలపై లబ్ధిదారులు లిఖిత వ్యాఖ్యలను చివరి తేదీ 22.07.2024 లోగా , కౌంటర్ వ్యాఖ్యలను చివరి తేదీ 05.08.2024లోగా సమర్పించాలని నిర్ణయించారు.

వ్యాఖ్యలు సమర్పించడానికి సమయం పొడిగించమని కొందరు లబ్ధిదారులు చేసిన అభ్యర్థనల దృష్ట్యా, లిఖిత వ్యాఖ్యలు మరియు కౌంటర్ వ్యాఖ్యలు సమర్పించడానికి చివరి తేదీని వరుసగా 19.08.2024 మరియు 02.09.2024 వరకు పొడిగించాలని నిర్ణయించారు.

వ్యాఖ్యలు/కౌంటర్-వ్యాఖ్యలు, ఎలక్ట్రానిక్ రూపంలో, ట్రాయ్ సలహాదారు (నెట్‌వర్క్, స్పెక్ట్రం డ లైసెన్సింగ్) శ్రీ అఖిలేష్ కుమార్ త్రివేది గారికి advmn@trai.gov.inని పంపవచ్చు. ఏదైనా స్పష్టీకరణ/సమాచారం కోసం, ట్రాయ్ సలహాదారు (నెట్‌వర్క్, స్పెక్ట్రం డ లైసెన్సింగ్) శ్రీ అఖిలేష్ కుమార్ త్రివేది గారిని టెలిఫోన్ నంబర్ +91-11-20907758 పై సంప్రదించవచ్చు.

తెలంగాణ అసెంబ్లీకి నాలుగు అంచెల భద్రత

హైదరాబాద్, జులై 23 :తెలంగాణ అసెంబ్లీకి నాలుగు అంచెల భద్రత ఏర్పాటు చేశారు. భారీ బందోబస్తు మధ్య మంగళవారం అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. సమావేశాలకు పోలీసులు నాలుగు అంచెల కంచెల విధానాన్ని అమలు చేస్తున్నారు. పబ్లిక్ గార్డెన్ బస్‌స్టాండ్ దగ్గర భారీ ఎత్తుతో కంచెలను ఏర్పాటు చేశారు. అసెంబ్లీ లోపలికి వెళ్లే దగ్గర రెండు రకాల కంచెలను ఏర్పాటు చేశారు.

కొత్తలో కంచెలను తొలగించామన్న ప్రభుత్వం

ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో కంచెలను తొలగించామని ప్రకటించిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా ఇప్పుడు ఎలా కంచెలను వేశారని ప్రతిపక్ష నేతలు విమర్శిస్తున్నారు. గతంలో కంటే ఎక్కువగా కంచెలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.

ఉద్యమాల నేపథ్యంలో

ఇటీవల పెరిగిన ఉద్యమాల నేపథ్యంలో అసెంబ్లీకి భద్రత పెంచి ఉంటారని పలువురు భావిస్తున్నారు. ఈ అసెంబ్లీ సమావేశంలో రైతు భరోసా, జాబ్ క్యాలెండర్ తదితర కీలక బిల్లులపై చర్చ ఉంది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ చుట్టూ ఎలాంటి సమస్య లేకుండా పోలీసులు భద్రత పెంచారని సమాచారం ..

ధూల్‌పేట్‌పై ప్రత్యేక నిఘాతో నిరంతర దాడులు.. పోలీసులు, ఎక్సైజ్ కలిసి దాడులకు ప్రణాళికలు

హైదరాబాద్, జులై 23 :గంజాయి అమ్మకాలకు కార్ఖానాగా మారిన ధూల్‌పేట్‌లో ఆగస్టు 31 నాటికి గంజాయి అమ్మకాలు, వినియోగం లేకుండా కట్టడి చేయాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్ రెడ్డి ఆదేశించారు. ఈ కట్టడి చేయాలంటే ఎక్సైజ్ శాఖకు పోలీసులు అన్ని విధాలా సహకరించాలన్నారు.

సోమవారం అబ్కారీ భవన్‌లోని సమావేశ మందిరంలో ఎక్సైజ్, పోలీసులతో కో అర్డినేషన్ సమావేశం జరిగింది. ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్‌పై కఠిన చర్యలు చేపట్టి నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఎక్సైజ్ శాఖ, పోలీసులు కలిసి ధూల్‌పేట్‌లో తనిఖీలు ముమ్మరం చేయాలని కోరారు. ప్రధానంగా ధూల్‌పేటకు గంజాయి ఎక్కడి నుంచి వస్తుంది..? ఎలా వస్తుంది..? తీసుకొన్తున్న వారేవరు..? కొనుగోలుదారులెవ్వరు..? ఎక్కడి నుంచి రవాణా అవుతుంది.. ఎక్కడి నుంచి ధూల్‌పేట్‌కు రవాణాగా వస్తుందనే విషయాలపై నిఘా పెట్టి గంజాయిని నియంత్రణలోకి తీసుకురావాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఆదేశించారు.

ధూల్‌పేట్‌తోపాటు మిగతా ప్రాంతాల్లో కూడా గంజాయి, డ్రగ్స్‌పై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎక్సైజ్ పోలీసులకు పోలీసుల సహకారంతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అందించాలని కోరారు. హైదరాబాద్ స్టేట్ టాస్క్‌ఫోర్స్ ప్రత్యేకంగా ధూల్‌పేట్‌పై నిఘా పెంచాలన్నారు. ఆగస్టు 31 నాటికి ధూల్‌పేట్‌ను గంజాయి ఫ్రీ ప్రాంతంగా మార్చాలన్నారు.

ఈ సమావేశంలో సౌత్‌జోన్ డీసీపీ చందమ్రోహన్, అడిషనల్ డీసీపీ ముస్తాక్, ఏసీపీ భాస్కర్, ఏసీపీ మునావర్, ఎక్సైజ్ అండ్ ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషి, ఎక్సైజ్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ కమిషనర్ కేఏబీ శాస్త్రి, అసిస్టెంట్ కమిషనర్ ప్రణవీ, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, డీఎస్పీలు శ్రీనివాసరావు, తిరుపతి యాదవ్, ఈఎస్‌లు సిహెచ్ విజయ్, అంజి రెడ్డి, ప్రదీప్‌రావు, మంగళ్‌హాట్ సీఐ మహేష్, ధూల్‌పేట్ సీఐ మధుబాబు ఇతరులు పాల్గొన్నారు.

సిద్దిపేటకు జాతీయ స్థాయిలో గుర్తింపు సంతోషం.. మాజీ జెడ్పి చైర్ పర్సన్

మెదక్, జులై 23 : వినూత్న రీతిలో కొత్త పథకాలు పెట్టి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చి భారత ఆర్థిక సర్వే లో సిద్దిపేటకు చోటుదక్కడం సంతోషంగా ఉందని మాజీ జెడ్పి చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ అన్నారు. బుధవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిద్దిపేట మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకు గూర్చి సర్వే ద్వారా దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్లాస్టిక్ రహిత జిల్లా సిద్దిపేట లక్ష్యం హరీశ్ ఆలోచన అన్నారు. గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిలో స్టీల్ బ్యాంక్ అడుగులు వేసి ప్లాస్టిక్ పదం లేకుండా చేసే ప్రయత్నం అన్నారు. క్యాన్సర్ నియంత్రణ కోసం దూరదృష్టితో స్టీల్ బ్యాంకు అంకురార్పణ ఎమ్మెల్యే హరీశ్ ప్రయత్నాలకు కేంద్రంలో గుర్తింపు వచ్చిందన్నారు.హరితహారం ద్వారా పచ్చని జిల్లాగా ఒక మంచి విజన్ ఉన్న నాయకుడు హరీశ్ దొరకడం సంతోషంగా ఉందన్నారు. 2014నుంచి ఇప్పటి వరకు 45 అవార్డులు వచ్చాయన్నారు. గత ఐదు ఏండ్ల కింద పారిశుద్ధ్యం లోపంతో జిల్లా అస్తవ్యస్తంగా ఉండేది, అలాంటి సిద్దిపేట నేడు స్వచ్ఛంగా మారిందని, హరితహారం ద్వారా ఇంటికి మొక్కలు పంపిణీ, చెత్త సేకరణ ద్వారా జిల్లాల్లో ఇంటింటికి చెత్త బుట్టలు ఇచ్చి స్వచ్ఛతకు నిదర్శనం అయ్యిందని, ఆరోగ్యం కాపాడే ప్రయత్నాలు హరీశ్ రావు చాలా చేశారన్నారు.

జిల్లా పక్షాన హరీశ్ రావుకు కృతజ్ఞత లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపట్టి ముందుకు సాగుతామన్నారు. డ్వాక్రా సంఘాలకు ఆర్థిక బలోపేతం కోసం ప్రయత్నాలు. జిల్లాలో కుటీర పరిశ్రమలు, పచ్చళ్ళ తయారీ. స్టీల్ బ్యాంక్ తదితర అంశాలు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ప్లాస్టిక్ రహితంగా పట్టణాలు, గ్రామాలు అనేది కేవలం నినాదం కాదు ఆచరణలో అది అమల్లోకి తెచ్చిన ఘనత హరీశ్ రావుకే దక్కుతుందన్నారు. సిద్దిపేట గడ్డ పేరు మరింత ఇనుమడింప చేసిన ప్రతి ఒక్కరికీ, డ్వాక్రా మహిళలకు అభినందనలు తెలిపారు. సిద్దిపేట స్టీల్ బ్యాంకు అన్ని రాష్ట్రాల్లో ఆదర్శమని జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం సంతోషంగా ఉందని సమిష్టి కృషితో జాతీయ స్థాయిలో సిద్దిపేటకు పేరు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోహన్ లాల్, గుండు భూపేష్, పాల సాయిరాం, ఎడ్ల సోమిరెడ్డి, కనకయ్య, మాజీ సర్పంచ్ లు ఆంజనేయులు, రవి గౌడ్, నరేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

15 ఏళ్లు దాటిన స్థిరాస్తిని అమ్మినట్లయితే వచ్చిన లాభంలో 12.5 శాతం పన్ను

న్యూఢిల్లీ జూలై 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కేంద్ర బడ్జెట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పెద్ద షాక్ ఇచ్చారు. ఇంత వరకు ప్రాపర్టీ అమ్మకంపై ఉన్న ఇండెక్సేషన్ ప్రయోజనాలను రద్దు చేశారు. ఇకపై 15 ఏళ్లు దాటిన స్థిరాస్తిని అమ్మినట్లయితే వచ్చిన లాభంలో 12.5 శాతం పన్నును ప్రభుత్వానికి చెల్లించాలని రూల్ పెట్టారు.ఈ రూల్ తో రియల్ ఎస్టేట్ లో మార్పు చోటుచేసుకుంది. అనేక ప్రాపర్టీ స్టాకులు నేడు కుదేలయ్యాయి. ఇదివరలో స్థిరాస్తి అమ్మకాలపై కేపిటల్ గెయిన్స్ పై ఇండెక్సేషన్ బెన్ ఫిట్స్ కూడిన 10 శాతం పన్ను ఉండేది. ఇక నుంచి స్థిరాస్తి అమ్మగా వచ్చిన లాభాలపై పన్ను కట్టాలని మొత్తానికి షాక్ ఇచ్చింది.

ప్రజల వ్యాఖ్యలతో పాటు నిపుణుల అభిప్రాయం కోరుతూ 'డిజిపిన్' బీటా వర్షనును విడుదల చేసిన తపాలా విభాగం

న్యూఢిల్లీ, జులై 23 :పబ్లిక్ సర్వీసులను, ప్రైవేటు సర్వీసులను పౌరుల ప్రయోజనాలే ప్రధానంగా ఉండేటట్లు తీర్చిదిద్దడం కోసం సరళతరమైన పరిష్కారాలను ఆచరణలోకి తేవడానికి తపాలా విభాగం భారతదేశంలో ఒక ప్రమాణీకృత జియో-కోడెడ్ అడ్రెసింగ్ వ్యవస్థ ను ప్రవేశపెట్టే కార్యక్రమాన్ని తలపెట్టింది. ఈ విషయంలో డిజిటల్ పోస్టల్ ఇండెక్స్ నంబర్ (డిఐఐపిఐఎన్.. 'డిజిపిన్') పేరుతో వ్యవహరించే ఒక జాతీయ అడ్రెసింగ్ గ్రిడ్ ను అభివృద్ధి పరచడానికి ఐఐటి హైదరాబాద్ తో సమన్వయాన్ని ఈ విభాగం నెలకొల్పుకొంది. ఈ వ్యవస్థ జియోస్పేషల్ గవర్నెన్స్ కు ఒక బలమైన, సుదృఢ స్తంభం వలె పనిచేస్తుంది; దీనితో సార్వజనిక సేవల అందజేత మెరుగు పడుతుంది; అత్యవసర ప్రతిస్పందనలో వేగం, లాజిస్టిక్స్ సంబంధ సామర్థ్యం లో గణనీయ వృద్ధి సాధ్యపడుతాయి.

'డిజిపిన్' చిరునామాల రెఫరెన్సింగ్ సిస్టమ్ లా పనిచేస్తుంది. దీని ఉపయోగం భవన నిర్మాణం లో అవలంబించే తార్కికమైన నామకరణ సమూనాల వలెనే దీనిలో నిర్మితమైనటువంటి దిశాత్మక వస్తువుల సహాయంతో ఏ చిరునామాలనైనా కనుగొనవచ్చు.

'డిజిపిన్' ను పూర్తి స్థాయిలో పబ్లిక్ డొమైన్ లో అందుబాటులో ఉంచాలనే ప్రతిపాదన ఉంది. దీనిని అందరూ సులభంగా ఉపయోగించుకోవచ్చు. 'డిజిపిన్' గ్రిడ్ వ్యవస్థ ఒక అడ్రెసింగ్ రెఫరెన్సింగ్ సిస్టమ్. దీనిని చిరునామాను పేర్కొనడం అనేది ఒక ప్రక్రియగా ఉన్న విభిన్న సేవల ప్రదాత సంస్థలు, యుటిలిటీలు సహా ఇతర ఇకోసిస్టమ్స్ కోసం బేస్ లేయర్ గా ఉపయోగించుకోవచ్చు.

ఈ వ్యవస్థ జియోస్పేషల్ గవర్నెన్స్ కు ఒక బలమైన, సుదృఢ స్తంభం వలె పనిచేస్తుంది; దీనితో సార్వజనిక సేవల అందజేత మెరుగు పడుతుంది; అత్యవసర ప్రతిస్పందనలో వేగం, లాజిస్టిక్స్ సంబంధ సామర్థ్యం లో గణనీయ వృద్ధి సాధ్యపడుతాయి.

'డిజిపిన్' రాకడ డిజిటల్ పరివర్తన దిశలో భారతదేశం చేపట్టిన యాత్రలో ఒక విప్లవాత్మకమైన అడుగుగా రుజువు కానుంది. ఇది భౌతిక స్థానాలకు, వాటి డిజిటల్ ప్రతినిధిత్వానికి మధ్య భారీ అంతరాన్ని పూడ్చుతుంది.

అన్‌లైన్ లోన్ యాప్‌తో మోసం

-తనని క్షమించాలని ఏడుస్తూ సెల్ఫీ వీడియో

- అనంతరం ఆమె తన ఇంట్లో ఉరేసుకున్న మహిళా

అమరావతి జూలై 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్).);: ఆన్‌లైన్ లోన్ యాప్‌తో మోసం జరగడంతో ఓ వివాహిత తన భర్తకు సెల్ఫీ వీడియో పంపించి ఆమె ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా పమిడి ముక్కల మండలం మంటాడలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరా ప్రకారం? మంటాడ లో గ్రామంలో శ్రీకాంత్(32), స్రవంతి(28) అనే దంపతులు నివసిస్తున్నారు. ఈ దంపతులకు కుమార్తె(06), కుమారుడు(04) ఉన్నాడు. శ్రీకాంత్ తాపీ మేస్త్రీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఫోన్‌లో ఐదు లక్షల రుణం ఇస్తామని సందేశం రావడంతో కుటుంబానికి డబ్బులు ఉపయోగపడుతాయని ఆ నంబర్‌కు పోన్ చేసింది. రుణం కోసం తొలుత రూ.20 వేలు చెల్లించాలని లోన్ యాప్ వాళ్లు అడిగారు.దీంతో రూ.20 వేలు ఆన్‌లైన్‌లో చెల్లించింది. తరువాత మళ్లీ రూ.60 వేలు, రూ.80 వేలు చెల్లించమని అడగడంతో లక్ష రూపాయలు అప్పు తెచ్చి చెల్లించింది. చివరగా లక్ష ఇరువై వేలు చెల్లిస్తే రుణం ఇస్తామని చెప్పడంతో ఇక కట్టలేనని చెప్పింది. దీంతో ఆమె వోనపోయానని గ్రహించి భర్తకు చెప్పుకోలేకపోయింది. తప్పు జరిగిపోయింది బావ తనని క్షమించాలని ఏడుస్తూ సెల్ఫీ వీడియో తీసి పోస్టు చేసింది. అనంతరం ఆమె తన ఇంట్లో ఉరేసుకుంది. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె చనిపోయిందని పరీక్షించిన వైద్యులు వెల్లడించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఫోన్లలో వచ్చే లోన్ యాప్‌లను నమ్మవద్దని పదే పదే చెబుతున్న ప్రజలు అర్థం చేసుకోవడంలేదని పోలీసులు తెలిపారు. ఇప్పుకైనా లోన్ యాప్‌లతో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

బడ్జెట్‌పై చర్చ సమాధానం ఒకే రోజులో పూర్తి కావాలనడం సరికాదు

- తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులపై కక్ష గట్టింది

-బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు

హైదరాబాద్ జూలై 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్).:: బడ్జెట్‌పై చర్చ సమాధానం ఒకే రోజులో పూర్తి కావాలనడం సరికాదని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. బడ్జెట్‌పై చర్చించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా లేదని విమర్శలు గుప్పించారు. బడ్జెట్ చర్చను నాలుగు రోజులకు కుదించారని, కనీసం 15 రోజులు బడ్జెట్ సమావేశాలు జరపాలని బీఎసిలో డిమాండ్ చేశామన్నారు. బిఎసి సమావేశం అనంతరం అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద హరీష్ రావు మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులపై కక్ష గట్టిందని, రేపు నిరుద్యోగుల సమస్యలపై చర్చ పెట్టాలని ప్రతిపాధించామని, లక్షలాది నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులపై అక్రమ కేసులు పెడుతున్నారని, ప్రధాని ప్రతిపక్షంగా నిరుద్యోగుల తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు.మరో ఎనిమిది సమస్యలను ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చామని, శాంతి భద్రతల నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లో భయానక వాతావరణం ఏర్పడిందని, చేనేత రంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యం గురించి చర్చ జరపాలని, బాండ్ పేపర్లు, ఆరు గ్యారంటీలపై చర్చించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీలో ఆంక్షలు పెట్టి రైతుల్ని ఇబ్బంది పెడతున్నారని, డిసెంబర్ 9 తరువాత ఉన్న వడ్డీ రైతులే కట్టాలని చెప్పడం సరికాదని, పంటలకు బోనస్, రైతు భరోసాపై చర్చ జరగాలని, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతికి నిధులు ఎందుకు ఎత్తేశారని అడిగారు. స్థానిక సంస్థలను ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో ప్రజారోగ్యం దెబ్బతింటోందని, ఎనిమిది నెలలుగా ఒక్క రూపాయి కూడా వీజు రీయింబర్స్ ఇవ్వలేదని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అసెంబ్లీ నడుపాలంటే సీఎం రేవంత్ రెడ్డి వణికిపోతున్నారు

-బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి

హైదరాబాద్ జూలై 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : సీఎం రేవంత్ రెడ్డిపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి ఫైర్ అయ్యారు. సీఎం అసెంబ్లీ లోమాట్లాడాలంటే ఎందుకు జంకుతున్నారు.త ప్రతిపక్షాల గొంతు వింటే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు. ప్రతిపక్షాల దాడి నుంచి తప్పించుకునేందుకే నాలుగు రోజులు అసెంబ్లీ రన్ చేస్తున్నారని ఆరోపించారు. డిమాండ్స్ పై మూడు రోజులు మాత్రమే డిస్కషన్స్ పెట్టారు.31 లోపు అప్రప్రేషన్ బిల్లు కావాలంటే బడ్జెట్ ముందు పెట్టాలని తెలీదా? మూడు, నాలుగు రోజులు బడ్జెట్ సెషన్ పెట్టడం అప్రజాస్వామికమన్నారు. మేం 18 అంశాలు వారి దృష్టికి తీసుకెళ్లాం. అందులో ఒకటి, రెండు అంశాలే చర్చకు వచ్చే అవకాశం ఉందన్నారు. వ్యవసాయం, ఇరిగేషన్, సాగు నీరు, ఉద్యోగాల ఖాళీలు, విద్యా రంగ సమస్యలు, ఇలా 18 రోజులు రోజుకి ఒక్క అంశం మీద చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి పునాదుల మీద నడుస్తున్నదని విమర్శించారు. కాగా, ఈ నెల 31వ తేదీ వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. 25వ తేదీన బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. 26, 28 తేదీల్లో అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. 31వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలుఎ నుంది. రేపు పంటల రుణమాఫీపై చర్చ జరగనున్నట్లు సమాచారం.

బైక్ రైడ్ లో డిప్యూటీ సీఎం డ్రైవర్ కుమారుడి రికార్డు..

హైదరాబాద్, జులై 23 :తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డ్రైవర్ కుమారుడు బైక్‌పై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మోటరబుల్ పాస్ (వాహనాలు వెళ్లే ఎత్తైన ప్రదేశం)పైకి వెళ్లి రికార్డు సృష్టించాడు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన బత్తిని సాయివంశీగౌడ్ జూలై 2న తన సొంత బైక్‌పై బయలుదేరి.. 11 రోజుల్లో కేంద్ర పాలిత ప్రాంతమైన లడఖ్ లోని ఉప్‌లుంగ్లాలో 19,024 అడుగుల మోటారు పాస్ వద్దకు చేరుకున్నాడు.

ఈ బైక్ రైడ్‌లో తను రానుపోను 26రోజుల పాటు 8800 కిలోమీటర్లు ప్రయాణించానని, భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాలనే తన చిన్ననాటి కలను నేరవేర్చుకున్నానని ఈ సందర్భంగా సాయివంశిగౌడ్ తెలిపారు.

తెలుగు కోడలు తెలంగాణకు అన్యాయం చేసింది.. కెటిఆర్ , హరీశ్‌ల ధ్వజం

-ఈ బడ్జెట్ లో తెలంగాణకు గుండు సున్నా
-కనీసం తెలంగాణ పదం కూడా పలకలేదు
-తెలంగాణ కేంద్ర మంత్రులు ఏం చేస్తున్నారు
-కేంద్రంపై కెటిఆర్, హరీశ్ ల ధ్వజం

హైదరాబాద్, జులై 23 : తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కూడా ఏమైనా భారీగా బడ్జెట్ లో నిధులు కేటాయిస్తారని ఆశించామని, అయితే కానీ దక్కింది శూన్యం అని వ్యాఖ్యానించారు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ . కేంద్రం రూ. 48,21,000 కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారని., బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండు సున్నానే అంటూ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విజన చట్టంలో దాదాపు 35 హామీల పైన నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారని, అనేకసార్లు అభ్యర్థిస్తూ లేఖలు కూడా రాశామని గుర్తు చేశారు.. ములుగు యూనివర్సిటీకి అదనపు నిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదని., రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేవటం లేదని ఆయన వాపోయారు.

తెలంగాణలో 16 స్థానాలను బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలకు ఇస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలన్నారు. 16 స్థానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్ కు, బీహార్ కి దక్కిన నిధులను చూసైనా తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలన్నారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అన్న విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరముందని చెప్పారు కెటిఆర్., ఎందుకు ప్రాంతీయ శక్తులను బలోపేతం చేసుకోవాలో మరోసారి ఈ ఘటన తెలియజేస్తోందని అన్నారు. పార్లమెంట్లో కూర్చున్న బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులు ఒక్క మాట కూడా పార్లమెంట్లో మాట్లాడలేని ధ్వజమెత్తారు.

బడ్జెట్ లో ప్రకృతి సేద్యానికి స్పష్టమైన నిధులు ఏవి?

- కోటి మంది ని ఆ సేద్యంలో కి ఎలా తీసుకొస్తారో చెప్పాలి.
-ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ .

హైదరాబాద్ జూలై 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్) : కేంద్ర బడ్జెట్ సేంద్రియ - ప్రకృతి వ్యవసాయ రంగాన్ని ఉసూరుమనిపించిందని, నిర్దిష్టమైన నిధులు ప్రకటించకుండా కోటి మంది రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు తీసుకొస్తామనడం అత్యంత బాధాకరమని "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్" అసంతృప్తి వ్యక్తం చేసింది. మంగళవారం కేంద్ర బడ్జెట్ ప్రకటన అనంతరం కౌన్సిల్ అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య ఓ ప్రకటన లో. ..ప్రపంచ కాలుష్య దేశాల్లో భారత్ మూడో స్థానానికి ఎగబాకిన నేపథ్యంలో దేశ ప్రజల ఆయుః ప్రమాణాలు ప్రమాదంలో పడ్డ పరిస్థితుల్లో ఆరోగ్య ఆహారాన్ని అందించే సేంద్రియ - ప్రకృతి సేద్య రంగానిదేనన్నారు.

అలాంటి రంగాన్ని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో చిన్న చూపు సూచిందని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర మంత్రిత్వ శాఖలలోని సీనియర్ ర్యాంక్‌లలోకి లేటరల్ ఎంట్రీ విధాన ప్రారంభాన్ని గుర్తించి, దాని విస్తరణకు సిఫార్సు చేసిన ఆర్థిక సర్వే

న్యూఢిల్లీ, జులై 23 :మధ్యకాలిక ఔట్‌లుక్‌లో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి వ్యూహం ఫలవంతం అయ్యేలా ప్రభుత్వ సామర్థ్యాలను పెంపొందించడం చాలా కీలకం. కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఈరోజు పార్లమెంట్‌లో సమర్పించిన ఆర్థిక సర్వే 2023-24 ద్వారా ఈ విషయాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కొని భారతదేశ పురోగతిని కొనసాగించడం, వేగవంతం చేయడానికి ప్రభుత్వ యంత్రాంగాలను పునరుద్ధరించి వాటిని బలోపేతం చేయడం కోసం ప్రత్యేక కృషి అవసరం అని సర్వే పేర్కొన్నది. 2014 నుండి, భారతదేశం కీలకమైన మౌలిక సదుపాయాల కల్పనలో అలాగే పౌరుల శ్రేయస్సు లక్ష్యంగా ప్రత్యక్ష ప్రయోజన పథకాలను అమలు చేయడంలో గణనీయమైన పురోగతిని సాధించిందని, ఈ పరివర్తన ప్రయత్నాలలో సివిల్ సర్వీసెస్ ప్రధాన భూమిక పోషించినట్లు సర్వే తెలిపినది.

ఒక సమస్యను సులభంగా పరిష్కరించగల ఉప-విభాగాలుగా విభజించే మిషన్ కర్మయోగిని ప్రారంభించడం ద్వారా ప్రభుత్వ సామర్థ్యాలను పెంపొందించడంలో గల సవాళ్లకు ప్రభుత్వం ధీటుగా స్పందించినట్లు సర్వే పేర్కొన్నది. కార్యాలయంలోని బాధ్యతలు, కార్మికుల సామర్థ్యాలను అనుసంధానించడం ద్వారా ఈ కార్యక్రమం సామర్థ్యాల పెంపు, మానవ వనరుల నిర్వహణ మధ్య అత్యావశ్యకమైన వారధిని రూపొందిస్తున్నట్లు సర్వే పేర్కొన్నది.

సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలు, సర్వీస్‌కు ముందు శిక్షణ, వృత్తిలో నిరంతర అభివృద్ధి పరంగా సివిల్ సర్వెంట్ తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తించేందుకు అవసరమైన నిర్దిష్ట సామర్థ్యాలను పెంపొందించుకోవడం ద్వారా రూపొందించవచ్చని సర్వే పేర్కొన్నది. తిఊూ కర్మయోగి ప్లాట్‌ఫామ్ అనతి కాలంలోనే ప్రధాన కేంద్రంగా రూపుదిద్దుకుంటున్నది, సివిల్ సర్వెంట్స్ వారికి అనుకూలమైన, అవసరమైన సామర్థ్య-నిర్మాణ మాడ్యూల్స్ యాక్సెస్ చేయడానికి, వారి సామర్థ్య అవసరాలు, అంతరాలను తెలుసుకోవడానికి, వారి విభాగాల గురించిన పరిజ్ఞానాన్ని, నేర్చుకున్న విషయాలను పంచుకోవడానికి ఇది వీలు కల్పిస్తుంది.

ఇటీవలి కాలంలో, ప్రభుత్వం పారదర్శక ప్రక్రియ ద్వారా కేంద్ర మంత్రిత్వ శాఖలలోని సీనియర్ ర్యాంక్‌లలోకి లేటరల్ ఎంట్రీ విధానాన్ని ప్రారంభించడం మంచి విషయమని, అయితే దీనిని గణనీయంగా విస్తరించాల్సిన అవసరం ఉందని కూడా సర్వే స్పష్టం చేసింది. నైపుణ్యాలు, యోగ్యతలు, వైఖరులను రీఛార్జ్, రీబూట్ చేసేలా అన్ని స్పెషాలిటీలలోని సివిల్ సర్వెంట్‌లకు ప్రాథమిక, మిడ్-కెరీర్ శిక్షణను ప్రత్యేకంగా రూపొందించాలని సర్వే సూచించినది.

సీనియర్ బాధ్యతలలో డిమాండ్‌లకు అనుగుణంగా, ఉత్పాదకంగా, ప్రయోజనకరంగా ఎదగడానికి పదవీ కాలం చాలా కీలకం. విధాన ఫలితాలను తగిన స్థాయిలో, వేగంతో రాబట్టేందుకు జవాబుదారీగా ఉండే యంత్రాంగాలు, పద్ధతులు అవసరం. లక్ష్యాలు, చర్యలను గురించి సంవత్సరం ప్రారంభంలో అలాగే చివరిలో - సీనియర్ స్థాయిలలో వార్షిక చర్చలు నిర్వహించడం - వృత్తి నైపుణ్యం, జవాబుదారీతనానికి నాంది పలుకుతుందని సర్వే పేర్కొన్నది.

2024-25లో భారతదేశ వాస్తవ జీడీపీలో 6.5-7 శాతం వృద్ధి పెరుగుతుందని అంచనా

న్యూఢిల్లీ, జులై 23 :2024-25లో భారతదేశ వాస్తవ జీడీపీలో 6.5-7 శాతం వృద్ధి నమోదవుతుందని అంచనా. కొవిడ్ మహమ్మారి నుంచి భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా కోలుకుంది. కొవిడ్‌కు ముందు నాటి 20 ఆర్థిక సంవత్సరం కంటే 24 ఆర్థిక సంవత్సరంలో దేశ వాస్తవ జీడీపీ 20 శాతం పెరిగిది. పార్లమెంటులో సోమవారం కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాలు శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2023-24 ఆర్థిక సర్వేలో ఈ విషయం ప్రకటించారు.

అంతర్జాతీయంగా ఆర్థిక రంగంలో అనిశ్చిత ఉన్నప్పటికీ దేశీయ వృద్ధి చోదకశక్తులు 24 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక వృద్ధికి దోహదపడ్డాయని ఆర్థిక సర్వే పేర్కొన్నది. 20 ఆర్థిక సంవత్సరంతో ముగిసిన దశాబ్దంలో భారతదేశం సగటున 6.6 శాతం వార్షిక వృద్ధిని సాధించింది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలిక వృద్ధిని ప్రతిబింబించింది.

2024 సంవత్సరంలో ఏవైనా భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తలెత్తితే సరఫరాలో ఆటంకాలు, నిత్యావసరాల ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పునరావృతం కావడం, మూలధన విధానం నిలిచిపోవడం వంటి అంశాలకు దారి తీయవచ్చని ఆర్థిక సర్వే హెచ్చరించింది. రిజర్వ్ బ్యాంకు(ఆర్‌బీఐ) ఆర్థిక విధానంపైనా ఇది ప్రభావం చూపవచ్చని పేర్కొన్నది. 2023లో పెరుగుదల నమోదైన కారణంగా 2024లోనూ ప్రపంచ వాణిజ్యం సానుకూలంగా ఉండనుందని అంచనా వేసింది.

వ్యాపార ఎగుమతు, కన్సల్టెన్సీ, ఐటీ ఆధారిత సేవల విస్తరణ వంటి వృద్ధి చెందుతున్న మార్కెట్లలో అవకాశాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఈ సర్వే ప్రస్తావించింది. ప్రధాన ద్రవ్యోల్బణ రేటు 3 శాతంగా ఉన్నప్పటికీ ద్రవ్య సరఫరాను తగ్గించడం, అమెరికా ఫెడరల్‌పై దృష్టి సారించి కొంతకాలంగా వడ్డీరేట్లను మార్చడం లేదు. ఆశించిన సడలింపు కూడా ఆలస్యమైంది.

అంతర్జాతీయ, విదేశీ సవాళ్లను తట్టుకుంటూ 24 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ 8.2 శాతం వృద్ధి రేటును సాధించిందని, 24 ఆర్థిక సంవత్సరంలోని నాలుగు త్రైమాసికాల్లో మూడింటిలో 8 శాతానికి పైగా సాధించిందని ఆర్థిక సర్వే పేర్కొన్నది. స్థిరమైన వినియోగ డిమాండ్‌తో పాటు పెట్టుబడులు క్రమంగా పెరగడం వల్ల ఇది సాధ్యమైంది.

ప్రస్తుత ధరల ప్రకారం మొత్తం జీవీఏలో వ్యవసాయ, పారిశ్రామిక, సేవారంగాల వాటా 24 ఆర్థిక సంవత్సరంలో 17.7 శాతం, 27.6 శాతం, 54.7 శాతంగా ఉన్నాయి. 2023లో అస్థరమైన వాతావరణ పరిస్థితులు, రుతుపవనాలు అన్ని ప్రాంతాలకు సరిగ్గా చేరకపోవడం వంటి అంశాల కారణంగా వ్యవసాయ రంగంలో జీవీఏ వృద్ధి నెమ్మదిగా పెరుగుతున్నది.

23 ఆర్థిక సంవత్సరంలో పారిశ్రామిక రంగంలో జీవీఏ నిరాశపరిచియన్పటికీ 24 ఆర్థిక సంవత్సరంలో మాత్రం 9.9 శాతం వృద్ధి నమోదైంది. ముడి సరుకుల ధరలు తగ్గడం, దేశీయంగా డిమాండ్ స్థిరంగా ఉండటం ద్వారా తయారీ కార్యకలాపాలు లాభపడ్డాయి. ఇదే రకంగా నిర్మాణ రంగంలోనూ 24 ఆర్థిక సంవత్సరంలో 9.9 శాతం వృద్ధి నమోదైంది. మౌలిక సదుపాయాల నిర్మాణం, వాణిజ్య, గృహ రియల్ ఎస్టేట్‌కు డిమాండ్ పెరగడమే ఇందుకు కారణం.

సేవారంగంలో వృద్ధి పలు అంశాలు ప్రతిబింబిస్తున్నాయి. హోల్‌సేల్, రీటైల్ వాణిజ్యాన్ని సూచించే ఇ-వే బిల్లుల జారీ, జీఎస్టీ వసూళ్లు పెరగడం ద్వారా 24 ఆర్థిక సంవత్సరంలో రెండంకెల వృద్ధి నమోదైంది. కొవిడ్ మహ్మారి తర్వాత ఆర్థిక, నైపుణ్య సేవలు ఈ వృద్ధికి ప్రధానంగా ఉపయోగపడ్డట్టు సర్వే పేర్కొన్నది.

ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో గ్రాస్ ఫిక్స్డ్ క్యాపిటల్ ఫార్మేషన్(జీఎఫ్‌సీఎఫ్) కీలకమైన చోదకశక్తిగా అవతరించింది. ప్రైవేటు నాన్-ఫైనాన్షియల్ కార్పొరేషన్ల జీఎఫ్‌సీఎఫ్ 19.8 శాతం వృద్ధి సాధించింది. 24 ఆర్థిక సంవత్సరంలో ప్రైవేటు మూలధన వ్యయం సుస్థిరంగా ఉన్నట్టు అంచనాలు ఉన్నాయి. యాక్సిస్ బ్యాంక్ అధ్యయనం ప్రకారం.. 24 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 3,200 వరకు ఉన్న అన్ని లిస్టెడ్, అన్‌లిస్టెడ్ నాన్ ఫైనాన్షియల్ సంస్థల్లో కలిపి 19.8 శాతం వృద్ధి నమోదైంది.

మూలధన వ్యయంలో ప్రైవేటు సంస్థలే కాకుండా గృహాలు కూడా ముందువరుసలో ఉన్నాయి. 2023లో భారత్‌లో గృహ రియల్ ఎస్టేట్ విక్రయాలు 2013 నుంచి అత్యధికంగా నమోదయ్యాయి. మొదటి ఎనిమిది నగరాల్లో 4.1 లక్షల యూనిట్లు విక్రయమవడం ద్వారా 33 శాతం వార్షిక వృద్ధి నమోదైంది.

పెట్టుబడుల కోసం పెరుగుతున్న ఆర్థిక అవసరాలను తీర్చేలా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగాలు స్పష్టమైన బ్యాలెన్స్ షీట్‌లు, సరిపడా మూలధన నిల్వలతో మంచి స్థానంలో ఉన్నాయి. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు(ఎంఎస్ఎంఈ)లకు షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల0(ఎస్‌సీబీ) ఇచ్చే రుణాలు రెండంకెల వృద్ధి రేటును సాధించాయి. ఇదే విధంగా పెరుగుతున్న గృహ డిమాండ్‌తో ఇళ్ల కోసం తీసుకునే వ్యక్తిగత రుణాలు కూడా పెరుగుతున్నాయి.

అంతర్జాతీయ సరఫరా గొలుసులో ఆటంకాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ 24 ఆర్థిక సంవత్సరంలో దేశీయంగా ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు తగ్గాయి. 23 ఆర్థిక సంవత్సరంలో 6.7 శాతంగా ఉన్న రీటైల్ ద్రవ్యోల్బణం 24 ఆర్థిక సంవత్సరంలో 5.4 శాతానికి తగ్గింది. కేంద్ర ప్రభుత్వం, ఆర్బీఐ తీసుకున్న చర్యల ద్వారా ఇది సాధ్యమైంది. కేంద్ర ప్రభుత్వం ఇందుకోసం బహిరంగ మార్కెట్ విక్రయాలు, ప్రత్యేక కేంద్రాల ద్వారా విక్రయాలు జరపడం, సమయానుగునంగా దిగుమతులు చేసుకోవడం, ఎల్‌పీజీ సిలిండర్ల ధరలు తగ్గించడం, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడం వంటి కీలకమైన చర్యలు తీసుకుంది. మరోవైపు ఆర్బీఐ 2022 మే నెల నుంచి 2023 ఫిబ్రవరి మధ్య 250 బీపీఎస్ పాలసీ రేట్లను పెంచింది.

అంతర్జాతీయంగా ద్రవ్యలోటు, రుణాభారం పెరుగుతున్నప్పటికీ, భారత్ మాత్రం ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగిస్తోంది. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్(సీజీఏ) కార్యాలయం విడుదల చేసిన ప్రొవిజనల్ ఆక్కువల్స్ సమాచారం ప్రకారం... కేంద్ర ప్రభుత్వ ద్రవ్యలోటు 23 ఆర్థిక సంవత్సరంలో 6.4 శాతం ఉండగా, 24 ఆర్థిక సంవత్సరంలో 5.6 శాతానికి తగ్గింది.

24 ఆర్థిక సంవత్సరంలో స్థూల పన్ను ఆదాయం(జీటీఆర్) 13.4 వృద్ధిని సాధిస్తుందని అంచనా. 23 ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్నుల్లో 15.8 శాతం, పరోక్ష పన్నుల్లో 10.6 శాతం వృద్ధి నమోదైంది.

మొత్తంగా స్థూల పన్ను ఆదాయం(జీటీఆర్)లో 55 శాతం ప్రత్యక్ష పన్నుల నుంచి, 45 శాతం పరోక్ష పన్నుల నుంచి వస్తుందని సర్వే పేర్కొన్నది. 24 ఆర్థిక సంవత్సరంలో పరోక్ష పన్నులు పెరగడమే జీఎస్టీ వసూళ్లు 12.7 శాతం పెరగడానికి ప్రధాన కారణం. జీఎస్టీ వసూలు, ఈ-వే బిల్లులు పెరగడం అనేవి కాలక్రమంగా వృద్ధిని చాటుతున్నాయి.

24 ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయం 28.2 శాతం వార్షిక పెరుగుదల రూ.9.5 లక్షల కోట్లుగా ఉంది. 20 ఆర్థిక సంవత్సరంతో చూసుకుంటే ఇది 2.8 రెట్లు ఎక్కువ. అంతర్జాతీయంగా అస్థిరమైన, సవాళ్లతో కూడిన పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రభుత్వం మూలధన్య వ్యయాన్ని పెంచుతుండటా దేశ ఆర్థిక వృద్ధికి ప్రధాన చోదకశక్తిగా నిలుస్తోంది. రోడ్డు రవాణా, జాతీయ రహదారులు, హైవేలు, రక్షణ సేవలు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలపై వెచ్చిస్తున్న నిధులు సరఫరా అడ్డంకులను పరిష్కరించడంలో, ఉత్పాదక సామర్థ్యాలను విస్తరించడానికి ఉపయగపడుతోంది.

మూలధన వ్యయంలో ఈ వృద్ధిని ముందుకుతీసుకెళ్లే అంశం ప్రైవేటు రంగంపై సైతం ఆధారపడి ఉంటుంది. ప్రైవేటు రంగం సొంతంగా, ప్రభుత్వ భాగస్వామ్యంతో ఇది జరగాలి. 22 ఆర్థిక సంవత్సరం నుంచి యంత్రాలు, పరికరాల వంటి మూలధన నిల్వల్లో ప్రైవేటు రంగం వాటా వేగంగా పెరుగుతున్నది. మంచి ఉద్యోగాల సృష్టి, క్షేత్రస్థాయిలో బలపడటం, బ్యాలెన్స్ షీట్లను మెరుగుపర్చడంలో ఇది ఆధారపడి ఉంటుంది.

24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చుకోవడం కొనసాగింది. ఇంకా ఆడిట్ చేయని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా ప్రచురించిన ప్రాథమిక అంచనాల ప్రకారం.. 23 రాష్ట్రాల ద్రవ్యలోటు రూ.9.1 లక్షల కోట్ల బడ్జెట్ లెక్కల కన్నా 8.6 శాతం తక్కువగా ఉంది. తద్వారా జీడీపీలో ఈ రాష్ట్రాల ద్రవ్యలోటు 3.1 శాతం ఉంటుందని బడ్జెట్‌లో అంచనా వేయగా 2.8 శాతం మాత్రమే ఉంది. రాష్ట్ర ప్రభుత్వాలు సైతం మూలధన వ్యయంపై ప్రధానంగా దృష్టాసారించడంతో రాష్ట్ర ప్రభుత్వాలు వెచ్చిస్తున్న నిధుల నాణ్యత కూడా పెరిగింది.

రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధుల్లోనూ చాలా పురోగతి ఉంది. గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్(జీఎస్‌డీపీ) పర్ క్యాపిటా తక్కువ ఉన్న రాష్ట్రాలకు వాటి జీఎస్‌డీపీ కంటే ఎక్కువ నిధులు అందుకున్నాయి.

బ్యాంకింగ్, ఫైనాన్స్ వ్యవస్థలపై ఆర్బీఐ జాగరణ కొనసాగుతోంది. ఏవైనా సూక్ష్మ ఆర్థిక లేదా వ్యవస్థీకృత సమస్యలు వచ్చినా తట్టుకునేలా ఆర్బీఐ చర్యలు ఉన్నాయి. ఆర్బీఐ 2024 జూన్ ఆర్థిక సుస్థిరత నివేదిక ప్రకారం.. షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల(ఎస్‌సీబీ) ఆస్తుల నాణ్యత పెరిగింది. 2024 మార్చిలో గ్రాస్ నాన్-పర్ఫార్మింగ్ అసెట్స్(జీఎన్‌పీఏ) నిష్పత్తి 2.8 శాతంతో 12 ఏళ్ల దిగువకు చేరుకుంది.

ఎన్‌సీబీల లాభాలు సైతం స్థిరంగా కొనసాగుతున్నాయి. మార్చి 2024 నాటికి రాబడిపై ఈక్విటీ 13.8 శాతం ఉండగా, ఆస్తులపై ఈక్విటీ 1.3 శాతం పొందాయి. కఠినమైన ఒత్తిళ్లు ఉన్న పరిస్థితులు వచ్చినప్పటికీ ఎన్‌సీబీలు కనీస మూలధన అవసరాలకు తగ్గట్టుగా ఉన్నాయని మాక్రో స్ట్రెస్ పరీక్షల ద్వారా వెల్లడైంది. బ్యాంకింగ్ వ్యవస్థలో దృఢత్వం ఉత్పత్తి అవకాశాలకు ఆర్థిక అవసరాలను తీర్చడంతో పాటు ఆర్థిక చట్రాన్ని పెంచుతోంది. సుస్థిర ఆర్థిక వృద్ధికి ఇవి రెండూ చాలా అవసరం.

అంతర్జాతీయంగా డిమాండ్ తక్కువగా ఉండటం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ సరుకుల ఎగుమతులు 24 ఆర్థిక సంవత్సరంలో మితంగా కొనసాగుతున్నాయి. అయినప్పటికీ భారత్ నుంచి సేవల ఎగుమతులు మాత్రం భారీగా పెరిగాయి. 24 వార్షిక సంవత్సరంలో 341.1 బిలియన్ యూఎస్ డాలర్లతో కొత్త స్థాయికి చేరుకున్నాయి. సరుకులు, సేవల ఎగుమతులు కలుపుకొని 24 ఆర్థిక సంవత్సరంలో 0.15 వృద్ధిని సాధించగా, దిగుమతులు మాత్రం 4.9 శాతం తగ్గినట్టు సర్వే వెల్లడించింది.

విదేశాల నుంచి వచ్చే చెల్లింపులు ప్రధానంగా ఉండే నికర ప్రైవేటు లావాదేవీలు 24 ఆర్థిక సంవత్సరంలో 106.6 బిలియన్ యూఎస్ డాలర్లకు పెరిగాయి. దీని ఫలితంగా 23 ఆర్థిక సంవత్సరంలో జీడీపీలో 2.0 శాతంగా ఉన్న కరంట్ అకౌంట్ డెఫిసిట్(సీఏడీ) ఇప్పుడు 0.7 శాతానికి తగ్గింది. గత రెండేళ్ల నికర ఔట్‌ఫ్లోతో పోలిస్తే నికర ఎఫ్‌పీఐ ఇన్‌ఫ్లో 44.1 బిలియన్ యూఎస్ డాలర్లుగా ఉంది.

మొత్తంగా, సరిపడా విదేశీ మారక నిల్వలు, స్థిరమైన మారక రేటుతో భారత విదేశీ రంగాన్ని నేర్పుగా నిర్వహిస్తున్నారు. 2024 మార్చి చివరి నాటికి విదేశీ మారక నిల్వలు 11 నెలల దిగుమతుల అంచనాకు సరిపోయేంత ఉన్నాయి.

24 ఆర్థిక సంవత్సరంలో భారత రూపాయి.. అస్థిరత్వం తక్కువగా ఉండే కరెన్సీల్లో ఒకటిగా ఉంది. భారతదేశ విదేశీ అప్పులకు సంబంధించిన సూచికలు కూడా బాగున్నాయి. 2024 మార్చి చివరి నాటికి జీడీపీలో విదేశీ అప్పుల నిష్పత్తి 18.7 శాతంతో కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. 2023-24 ఆర్థిక సర్వే ప్రకారం.. 2024 మార్చి నాటికి మొత్తం అప్పులో విదేశీ మారక నిల్వలు 97.4 శాతంగా ఉన్నాయి.

భారతదేశ సామాజిక సంక్షేమ విధానం ఇన్‌పుట్ ఆధారితం నుంచి ఔట్‌పుట్ ఆధారిత సాధికారతగా మారిపోయింది. పీఎం ఉజ్వల యోజన కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు, స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్ల నిర్మాణం, జన్ ధన్ యోజన కింద బ్యాంకు ఖాతాలు తెరవడం, పీఎం-ఆవాజ్ యోజన కింద పక్కా గృహాల నిర్మాణ వంటి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వల్ల వెనుకబడిన వర్గాల్లో సామర్థ్యాలు పెంచడంతో పాటు అవకాశాలను పెంపొందించింది. ఏ వ్యక్తినీ వదిలేయ కుండా ఉండాలనే ఆలోచనతో సంస్కరణలను నిర్దిష్టంగా అమలు చేయడం ద్వారా అట్టడుగు స్థాయికి సేవలు అందేలా ప్రభుత్వ విధానం ఉన్నట్టు సర్వే పేర్కొన్నది.

లబ్ధిదారులకు నేరుగా బదిలీ(డీబీటీ) విధానం, జన్‌ధన్ యోజన-ఆధార్-మొబైల్ త్రయంతో వృధాను అరికట్టడంతో పాటు ఆర్థిక సమర్థను పెంచుకోవడం జరిగింది. 2013లో డీబీటీ విధానాన్ని అమలు చేసిన నాటి నుంచి దాదాపు రూ.36.9 లక్షల కోట్ల నిధులను నేరుగా బదిలీ చేసింది.

దేశంలో వార్షిక నిరుద్యోగ రేటు(15 ఏళ్ల వయస్సు, అంతకంటే పైబడిన వారు) కొవిడ్ తర్వాత క్రమంగా తగ్గుతోందని, ఇదే సమయంలో కార్మిక శక్తి భాగస్వామ్య రేటు, కార్మిక-జనాభా నిష్పత్తి పెరుగుతున్నదని సర్వే పేర్కొన్నది. గ్రామీణ మహిళ భాగస్వామ్యం పెరుగుతండటంతో మహిళా కార్మిక శక్తి భాగస్వామ్య రేటు కూడా పెరుగుతోంది. 2017-18లో 23.3 శాతంగా ఉన్న మహిళా కార్మిక శక్తి భాగస్వామ్య రేటు 2022-23 నాటికి 37 శాతానికి పెరిగింది.

ప్రపంచలో అనిశ్చితులు, అస్థిరతలు మొదలైనప్పటికీ 2023లో ప్రపంచం ఆర్థికంగా మంచి సుస్థిరతను సాధించినట్టు సర్వే తెలిపారు. ప్రతికూల భౌగోళిక రాజకీయ పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ అనూహ్యంగా ప్రపంచ ఆర్థిక వృద్ధి మాత్రం బలోపేతం అవుతున్నది.

వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్(డబ్ల్యూఈఓ), అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) ఏప్రిల్ 2024 ప్రకారం 2023లో అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ 3.2 శాతం వృద్ధిని నమోదు చేసింది.

విజయదశమి కల్లా మాసబ్ ట్యాంక్ లో బ్లడ్ సెంటర్ ప్రారంభం

-హైదరాబాద్ జిల్లా శాఖలో లక్ష మంది వాలంటీర్ల తో బ్లడ్ డోనర్లను తయారు
-రెడ్ క్రాస్, హైదరాబాద్ జిల్లా శాఖ కమిటీ, వాలంటీర్ల సమీక్ష సమావేశం లో వెల్లడి

హైదరాబాద్ జూలై 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి గారి అధ్యక్షతన మాసబ్ ట్యాంక్ లోని రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ కార్యాలయం, మొత్తం కమిటీ సభ్యులు మరియు వాలంటీర్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కమిటీల చైర్మన్ డాక్టర్ బి విజయభాస్కర్ గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విజయదశమి కల్లా మాసబ్ ట్యాంక్ లో నిర్మిస్తున్న బ్లడ్ సెంటర్ ను వివిధ కంపెనీల నుండి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబుల్ నిధులను సేకరించి బ్లడ్ సెంటర్ ను ప్రారంభిస్తామని తెలిపారు. చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే కాలంలో హైదరాబాద్ జిల్లా శాఖలో లక్ష మంది వాలంటీర్ల తో బ్లడ్ డోనర్లను తయారు చేస్తానని ప్రకటించారు. అంతేకాకుండా జిల్లా శాఖలో కొత్తగా బాధ్యతలు తీసుకున్న కన్వీనర్లు ఒక్కొక్కరు 25 మంది నూతన మెంబర్షిప్ లను నమోదు చేయించాలి. అలా చేసిన వారికి హైదరాబాద్ జిల్లా శాఖ ప్రత్యేకంగా సన్మానిస్తుంది అని తెలిపారు. రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ స్టేట్ ఎంసీ సభ్యులు ఓ. శ్రీనివాస్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ ట్రెజరర్ గా నియమించిన సందర్భంగా హైదరాబాద్ జిల్లా శాఖ తరపున రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా గారికి మరియు స్టేట్ ఎంసీ కార్యవర్గ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మొత్తం కమిటీ సభ్యులు మరియు వాలంటీర్ల సమావేశం ను నిర్వహించి, రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ భవిష్యత్తులో జరగ బోయే అభివృద్ధి కార్యక్రమాలను మరియు మాసబ్ ట్యాంక్ లో నిర్మిస్తున్న బ్లడ్ సెంటర్ అభివృద్ధి కి సహాయ సహకారాలు వంటి అంశాలను చర్చించి, కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. వాటిలో ముఖ్యమైనవి.

డాక్టర్ కీర్తన యాదవ

గత 5 సంవత్సరాలలో రైల్వేలపై 77 శాతం పెరిగిన మూలధన వ్యయం

న్యూఢిల్లీ, జులై 23 :గత ఐదేళ్లలో పెరిగిన ప్రజల భాగస్వామ్యంతో, భారతదేశం భౌతిక, డిజిటల్ కనెక్టివిటీలో అలాగే పారిశుద్ధ్యం, నీటి సరఫరా సహా ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడే సామాజిక మౌలిక సదుపాయాలలో గణనీయమైన విస్తరణను సాధించినట్లు ఈరోజు పార్లమెంటులో ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే 2023-24 చెబుతున్నది. మహమ్మారి కారణంగా నెమ్మదించిన ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన చర్యలలో, ప్రత్యేకించి అధిక నాణ్యమైన భౌతిక, సామాజిక మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా మూలధన వ్యయాన్ని పెంచడం ప్రధానమైనదని సర్వే పేర్కొన్నది. గత ఐదేళ్లలో ఇదే వేగాన్ని కొనసాగిస్తూ, 2020 ఆర్థిక సంవత్సరంతో పోల్చితే 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ మూలధన వ్యయం దాదాపు మూడు రేట్లు పెరిగిందని సర్వే పేర్కొంది. ప్రధాన మౌలిక రంగాలైన రహదారులు, రైల్వేలకు దీని ద్వారా ప్రధానంగా ప్రయోజనం చేకూరినట్లు సర్వే తెలిపింది.

రహదారుల మౌలిక సదుపాయాలు:

వ్యూహాత్మక ప్రణాళిక, ప్రజల భాగస్వామ్యం పెరిగిన ఫలితంగా రహదారుల నెట్‌వర్క్ వ్యవస్థ మన్నికైన, సమర్థవంతమైన మౌలిక సదుపాయంగా ఎదిగినదని ఆర్థిక సర్వే పేర్కొన్నది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మూలధన పెట్టుబడి 2015 ఆర్థిక సంవత్సరంలో 0.4 శాతం ఉండగా అది 2024 ఆర్థిక సంవత్సరానికి జి.డి.పిలో 1.0 శాతానికి (సుమారు ?3.01 లక్షల కోట్లు) పెరిగింది. ప్రైవేట్ రంగానికి అనుకూలమైన విధానాల వల్ల ఈ రంగం 2024 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించినట్లు సర్వే తెలిపింది.

జాతీయ రహదారుల అభివృద్ధిలో గణనీయమైన పురోగతిని ప్రస్తావిస్తూ, గత పదేళ్లలో 2014 నుండి 2024 వరకు జాతీయ రహదారుల అభివృద్ధి 1.6 రేట్లు పెరిగినట్లు సర్వే పేర్కొన్నది. భారత్‌మాల పరియోజన జాతీయ రహదారి నెట్‌వర్క్‌ను గణనీయంగా విస్తరించిందని, ఇది 2014 నుండి 2024 మధ్య కాలంలో హై-స్పీడ్ కారిడార్‌ల పొడవును 12 రేట్లు, 4-లేన్ రహదారులను 2.6 రేట్లు పెంచినట్లు సర్వే తెలిపింది. ఇంకా, కారిడార్ ఆధారిత జాతీయ రహదారుల అభివృద్ధి విధానం ద్వారా అందించబడిన ప్రోత్సాహంతో జాతీయ రహదారుల నిర్మాణ సామర్థ్యం మెరుగుపడిన విషయాన్ని సర్వే ప్రస్తావించినది.

జాతీయ రహదారుల సగటు నిర్మాణ వేగం 2014 ఆర్థిక సంవత్సరంలో రోజుకు 11.7 కిలోమీటర్లు ఉండగా 2024 నాటికి రోజుకు 34 కిలోమీటర్లకు అంటే 3 రేట్లు పెరిగినట్లు సర్వే తెలియజేసినది. జాతీయ రహదారుల నెట్‌వర్క్ మెరుగుదల లాజిస్టిక్స్ సామర్థ్యంలో గణనీయమైన పురోగతికి కారణమైనట్లు సర్వే గుర్తించినది, ఈ రంగంలో ప్రపంచ బ్యాంక్ యొక్క 'లాజిస్టిక్స్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్‌లో భారతదేశ ర్యాంకింగ్ 2014 నుండి 2018 కాలంలో 54 నుండి 44వ స్థానానికి, 2018 నుండి 2023 కాలంలో 44 నుండి 38వ స్థానానికి చేరడం ఈ రంగం యొక్క నిరంతర వృద్ధికి నిదర్శనం అని సర్వే పేర్కొన్నది.

లాజిస్టిక్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడానికి, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ (ఎం.వో.ఆర్.టిడహెచ్) ప్రత్యేకంగా మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ పార్కులను (ఎం.ఎం.ఎల్.పి) ఏర్పాటు చేసినట్లు ఆర్థిక సర్వే పేర్కొంది. 2024 ఆర్థిక సంవత్సరం వరకు ఇది మొత్తం ఆరు మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ పార్కులను (ఎం.ఎం.ఎల్.పిలు) కలిగి ఉండగా 2024 ఆర్థిక సంవత్సరంలో ఈ మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కుల (ఎం.ఎం.ఎల్.పిలు) కోసం ?2,505 కోట్లు కేటాయించబడినవి. ఇంకా, 2025 ఆర్థిక సంవత్సరంలో మరో ఏడు మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సర్వే తెలిపింది.

రైల్వేల మౌలిక సదుపాయాలు

ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం, భారతీయ రైల్వేలు ఒకే యాజమాన్యం కింద 68,584 కిలోమీటర్ల రైలు మార్గాన్ని (31 మార్చ్ 2024 నాటికి) అలాగే 12.54 లక్షల మంది ఉద్యోగులను (1 ఏప్రిల్ 2024 నాటికి) కలిగి ఉండి, ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద నెట్‌వర్క్‌గా నిలిచాయి. కొత్త లైన్స్ నిర్మాణం, గేజ్ మార్పిడి, డబ్లింగ్ పనుల కోసం గణనీయమైన పెట్టుబడులతో రైల్వేపై మూలధన వ్యయం గత 5 సంవత్సరాల్లో (2024 ఆర్థిక సంవత్సరంలో ?2.62 లక్షల కోట్లు) 77 శాతం పెరిగిందని సర్వే పేర్కొంది.

రైల్వేలు 2024 ఆర్థిక సంవత్సరంలో లోకోమోటివ్‌లు, వేగన్‌ల కోసం అత్యధిక ఉత్పత్తిని సాధించినట్లు సర్వే పేర్కొంది. 2024 మార్చ్ నెల వరకు 51 జతల వందే భారత్ రైళ్లను ప్రారంభించినట్లు సర్వే తెలిపింది. భూసేకరణను, అనుమతులను త్వరితగతిన పూర్తి చేసేందుకు నిరంతరం ప్రాజెక్టు పర్యవేక్షణ, సంబంధిత వ్యక్తులతో సంప్రదింపులతో పాటు ఆర్థిక కేటాయింపుల్లో గణనీయమైన పెరుగుదల ఫలితంగా మౌలిక సదుపాయాల మెరుగుదల వేగవంతమైనట్లు సర్వే తెలిపింది.

రైల్వే స్టేషన్స్, రైళ్లలో అలాగే వాటి పరిసరాలలో పరిశుభ్రమైన వాతావరణం కోసం రైల్వే చేపట్టిన కార్యక్రమాలలో, రైలు మార్గాలు శుభ్రంగా ఉండేందుకు కోచ్‌లలోని సంప్రదాయిక టాయిలెట్స్ స్థానంలో బయో-టాయిలెట్స్ ఏర్పాటు, బయో-డి గ్రేడెబుల్/నాన్ బయోడిగ్రేడెబుల్ వ్యర్థాలను వేరు చేయడం, ఘన వ్యర్థాల నిర్వహణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం వంటి కార్యక్రమాలను సర్వే ప్రస్తావించినది.

2023-24 ఆర్థిక సర్వే ప్రకారం రైల్వేలు ప్రధానంగా సామర్థ్యం పెంపును వేగవంతం చేయడం, రోలింగ్ స్టాక్, దాని నిర్వహణను ఆధునీకరించడం, సేవల నాణ్యతను, ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరచడం వంటి కీలకమైన అంశాలపై దృష్టి సారించాయి. దీనికి అనుగుణంగా, ప్రత్యేక ఫ్రైట్ కారిడార్లు, హైస్పీడ్ రైళ్లు, వందేభారత్, అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, ఆస్తా ప్రత్యేక రైళ్ల వంటి ఆధునిక ప్రయాణికుల సేవలు, అధిక సామర్థ్యం గల రోలింగ్ స్టాక్, లాస్ట్ మైల్ రైల్ లింకేజీల వంటి రంగాల్లో పెట్టుబడులకు ప్రాధాన్యత ఇవ్వబడినట్లు సర్వే పేర్కొంది. లాజిస్టిక్స్ ఖర్చులు, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి, మూడు ప్రధాన కారిడార్లు (1) అధిక రద్దీ గల కారిడార్లు, (2) ఇంధనం, ఖనిజాలు, సిమెంట్ కారిడార్లు, (3) రైల్ సాగర్ (ఓడరేవులతో అనుసంధానించబడినవి) కారిడార్ ప్రాజెక్టుల కోసం కూడా ప్రణాళికలు రూపొందించబడిట్లు సర్వే తెలిపింది. సర్వే ప్రకారం, రైల్వే కర్బన ఉద్గారాల తగ్గింపు కోసం ప్రధానంగా పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా ఇంధనాన్ని పొందాలని యోచిస్తుంది అలాగే 2029-30 నాటికి దాదాపు 30 గిగా వాట్స్ పునరుత్పాదక సామర్థ్యాన్ని ఇది సాధిస్తుందని సర్వే అంచనా వేసింది. డీజిల్ నుండి విద్యుత్ ట్రాక్షన్‌కు మారడం, ఇంధన సామర్థ్యాన్ని ప్రోత్సహించడం, అడవుల పెంపకం వంటివి సర్వే పేర్కొన్న ఇతర వ్యూహాలుగా ఉన్నాయి.

బైక్ ను ఢీ కొట్టిన ఆర్టీవో వాహనం.. ఇద్దరి పరిస్థితి విషమం

వరంగల్, జులై 23 :జయ శంకర్ భూపాలపల్లి జిల్లా పరకాల భూపాలపల్లి జాతీయ రహదారి కొంపల్లి క్రాస్ వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. గాంధీనగర్ వైపు నుండి భూపాలపల్లి వైపు వస్తున్న భూపాలపల్లి ఆర్టీవో వాహనం ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వున్న పిల్లోనిపల్లికి చెందిన పర్శ సంపత్, కొంపల్లికి చెందిన సదాలా ఎల్లయ్యకు తీవ్ర గాయాలు కాగా ఇద్దరి పరిస్థితి విషంగా ఉంది. క్షతగాత్రులను భూపాలపల్లి జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న గణపురం ఎస్సై సాంబమూర్తి ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

ప్రతిపక్ష నేత హోదా కోసం పిటిషన్ఏపీ హైకోర్టుకు వైఎస్ జగన్..

అమరావతి జూలై 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఏపీ అసెంబ్లీ లో తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించాలని మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. సభలో ప్రతిపక్షంలో ఎవరు ఎక్కువ సభ్యులు ఉంటే వారికి ప్రతిపక్ష హోదా ఉంటుందని సూచిస్తూనే తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని కోరారు. ఏపీ శాసనసభలో పార్లమెంటరీ సాంప్రదాయాలను పాటించడం లేదని, తనకు ప్రతిపక్ష నేతగా హోదా ఇవ్వాలని లేఖ రాసినా ఇవ్వలేదని ఆరోపించారు. రెండు నెలల క్రితం జరిగిన ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా ఓటమి పాలైంది. 151 స్థానాల నుంచి ఈ ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితమైంది. ఏపీలో మొత్తం 175 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంట్ స్థానాలుండగా మొన్నటి ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేనకు కలిపి 164 స్థానాలు దక్కించుకున్నాయి. గతంలో వైసీపీకి 21 ఎంపీ స్థానాల్లో గెలుపొందగా ఈసారి 4 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. అయితే అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా పొందడానికి 18 సీట్లు గెలుపొంది ఉండాలని అధికార సభ్యులు పేర్కొన్నారు.

అమ్మవారి ఆశీర్వాదంతో అందరూ చల్లగా ఉండాలి.. ప్రవీణ్ కుమార్

-28న ఊర పండుగ

నిజామాబాద్, జులై 23 : అమ్మవారి దయతో అందరూ చల్లగా ఉండాలని సర్వ సమాజ్ కమిటీ సభ్యులు, సర్వసమాజ్ కమిటీ కో కన్వీనర్ ఆదే ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఊరంతా మెచ్చే పండుగ వచ్చేసింది. అమ్మను కొలవడానికి ఇందూరు సర్వసమాజం సన్నద్ధమైంది. 28న ఆదివారం ఊర పండుగకు సంబంధించి మంగళవారం బండారు పోసి వేడుకలను ప్రారంభించారు. నిజామాబాద్ సర్వసమాజ్ కమిటీ నిర్ణయం మేరకు ఈనెల 28న నిర్వహించే జరుగబోయే ఊర పండుగలో భాగంగా మంగళవారం విజయ్ కిసాన్ మున్నూరు కాపు సంఘం, గాజు లపేట్ వారి ఆధ్వర్యంలో బండారు పోశారు. ఈ సందర్భంగా అనాదిగా పెద్దల నుండి సాంప్రదాయంగా వస్తున్న ఆచారంలో భాగంగా పిల్లలు, పెద్దలు ఆరోగ్యంగా వుండాలని, పాడి పంటలు, పశు సంపద దిన దినాభివృద్ధి చెందాలని, ఏ దుష్ట శక్తులు ప్రజలపై పడవద్దని ఆ మహా తల్లులను పసుపు, కుంకుమ చల్లి కొబ్బరికాయలు కొట్టి, కల్లు సాక పోసి, దున్నపోతును ఊరి మీద వదిలిపెట్టి మహా తల్లుల ఆశీర్వాదాన్ని కోరారు. ప్రజలందరూ సిరి సంపదలతో విలసిల్లాలనీ, ప్రతీ సంవత్సరం లాగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, సర్వసమాజ్ కమిటీ కో కన్వీనర్ ఆదే ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సుంకటి ప్రవీణ్, ఉపాధ్యక్షులు పట్లే వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి పాలంచ గంగాధర్, సంయుక్త కార్యదర్శి కోరడి గోపి, కోశాధికారి భైర గంగ శైలేందర్, పెద్దకాపులు కోరడి పెద్ద నర్స య్య, కోటకింది నర్సయ్య, కోర్వ భూపాల్, భైర గంగ ప్రసాద్, మల్కాయ్ లక్ష్మి నారాయణ, కొత్తీర్ సతీష్, జానకంపేట్ అశోక్, రామాడ్డు బాలకిషన్, మల్కాయి సుదర్శన్, గంట పెద్ద నర్సయ్య, సుంకటి భూమన్న, మల్కాయ్ భోజన్న, కొరడి నడ్పి నర్సయ్య, ఆదే నర్సయ్య, నరాల చక్రధర్, బెల్లల్ నాగ భూషణ్, కొట్టె సాయిబాబా, సుంకటి రమేష్, మల్కాయి మహేందర్, భైర ప్రసాద్, అన్నారం జితేందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరిస్తాం.. కలెక్టర్ మను చౌదరి

మెదక్, జులై 23 : ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరిస్తామని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మంగళవారం జిల్లా పరిధి కోహెడ, బెజ్జంకి మండలాల్లో కలెక్టర్ మను చౌదరి పర్యటించారు. కోహెడలోని శనిగరం పాఠశాల, బెజ్జంకి లోని మండలం పోతారం మండల ప్రాథమిక పాఠశాలను పరిశీలించి అక్కడ నెలకొన్న సమస్యలను పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. 15 ఏళ్లుగా మూతపడి పాఠశాలల్లో మళ్లీ విద్యార్థులను చేర్పించినందుకు విద్యాశాఖ అధికారులను, గ్రామస్తులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్ కనెక్షన్, మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్ గెట్, పాఠశాలకు అవసరమైన రిపేర్లను పూర్తి చేయిస్తానని, అవసరమైన ఫర్నీచర్ ఏర్పాటు చేయిస్తానని.. నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని కలెక్టర్ మను చౌదరి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మండల అధికారి మహతి లక్ష్మి, విద్యాశాఖ సెక్టార్ల అధికారులు రామస్వామి, రంగనాథ్, కమ్యూనిటీ నోబలైజర్ పద్మయ్య పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ (2020) కింద గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల కోసం సమర్థవంతమైన సామాజిక భద్రతా చర్యల సృష్టి

న్యూఢిల్లీ, జులై 23 :ప్రపంచ కార్మిక మార్కెట్ 'అంతరాయం' నడుమ, నాలుగవ పారిశ్రామిక విప్లవం ద్వారా నిరంతరం పునర్నిర్మించబడుతున్న తరుణంలో, కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2023-24 ఆర్థిక సర్వేలో, దాని వల్ల కలిగే పరివర్తనకు భారతదేశం కూడా మినహాయింపు కాదని గుర్తించింది.

2036 వరకు ఉద్యోగాల కల్పన అవసరం

పెరుగుతున్న శ్రామిక శక్తిని తీర్చడానికి వ్యవసాయేతర రంగాల్లో 2030 వరకు భారత ఆర్థిక వ్యవస్థ ఏడాది సగటున 78.5 లక్షల ఉద్యోగాలను సృష్టించాల్సిన అవసరం ఉందని 2023-24 ఆర్థిక సర్వే పేర్కొంది.

2024-2036లో వ్యవసాయేతర ఉద్యోగాల కల్పనకు వార్షిక ఆవశ్యకత

ప్రస్తుతం ఉన్న ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకం (పీఎల్ఐ) (ఐదేళ్లలో 60 లక్షల ఉపాధి కల్పన), మిత్రా టెక్స్‌టైల్ పథకం(20 లక్షల ఉపాధి కల్పన), ముద్ర తదితర పథకాల అమలును పెంచే అవకాశం ఉందని సర్వే పేర్కొంది.

కృత్రిమ మేధస్సు: అతి పెద్ద ధ్వంసకారి

భవిష్యత్తులో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వేగవంతమైన వృద్ధి ద్వారా, భారత్ లాంటి అధిక జనాభా, యువ శక్తి ఉన్నందున అపాయముతో పాటు అవకాశాలు ఉంటాయని ఆర్థిక సర్వే 2023-24 తెలిపింది.

రానున్న పదేళ్లలో బీపీఓ రంగంలో ఉద్యోగాల్లో కొరత ఏర్పడుతుందని సర్వే పేర్కొంది. దీనికి కారణం జెన్ ఏఐ ద్వారా చోటుచేసుకుంటున్న విప్లవాత్మక మార్పులు అదే విధంగా ఏఐ ఆధారిత చాట్ బోట్లు కారణంగా పేర్కొంది.

తరువాతి దశాబ్దంలో, కృత్రిమ మేధ క్రమంగా ఉత్పాదకతను పెంచుతుందని భావిస్తున్నారు. కానీ డిజిటల్ పబ్లిక్‌ఇన్ఫ్రాస్ట్రక్చర్ తో పోలిస్తే, సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేయడానికి భారతదేశ జనాభాకు ఉన్న అనుబంధాన్ని బట్టి, ప్రభుత్వం, పరిశ్రమ క్రియాశీల జోక్యంతో కృత్రిమ మేధ యుగంలో భారత్ కీలక పాత్ర పోషించగలదని ఆర్థిక సర్వే పేర్కొంది.

భారత్ లో కృత్రిమ మేధను సద్వినియోగం

ఏఐ రంగంలో పరిశోధనాభివృద్ధి ఆవశ్యకతను ప్రస్తావిస్తూ, ఆర్థిక సర్వే 2023-24 ఒక విధాన సంక్షిప్తాన్ని ప్రస్తావించింది. ఇది కృత్రిమ మేధ కోసం ఇంటర్-ఏజెన్సీ కోఆర్డినేషన్ అథారిటీ అవసరాన్ని సూచిస్తుంది, ఇది పరిశోధన, నిర్ణయం తీసుకోవడం, కృత్రిమ మేధపై విధాన ప్రణాళిక, ఉద్యోగ కల్పనకు మార్గనిర్దేశం చేసే కేంద్ర సంస్థగా పనిచేస్తుంది.

కృత్రిమ మేధ ఆధారిత పర్యావరణ వ్యవస్థను నిర్ధారించడానికి, దేశంలోని యువతకు కృత్రిమ మేధను అనుసంధానించడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రారంభించింది. వీటిలో 'ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్', 'యువాయ్: యూత్ ఫర్ ఉన్నతి, వికాస్ విత్ ఏఐ' అనే పాఠశాల విద్యార్థుల కోసం జాతీయ కార్యక్రమం, 'రెస్పాన్సిబుల్ ఏఐ ఫర్ యూత్ 2022'. కృత్రిమ మేధస్సును బలోపేతం చేయడానికి ముఖ్యమైన చర్య అయిన ఇండియా ఏఐ మిషన్ కోసం 2024 లో రూ .10,300 కోట్ల బడ్జెట్ కేటాయించారు.

గిగ్ ఎకానమి వైపు మార్పు

జాతీయ కార్మిక శక్తి సర్వే డేటా ఆధారంగా, నీతి ఆయోగ్ సూచనాత్మక అంచనాల ప్రకారం, 2020-21 లో, 77 లక్షల (7.7 మిలియన్లు) కార్మికులు గిగ్ ఆర్థిక వ్యవస్థలో ఉన్నారు. 2023-24 ఆర్థిక సర్వే ప్రకారం, 2029-30 నాటికి గిగ్ శ్రామిక శక్తి 2.35 కోట్లకు (23.5 మిలియన్లు) విస్తరిస్తుందని... భారతదేశంలో మొత్తం వ్యవసాయేతర శ్రామిక శక్తిలో 6.7 శాతం లేదా దేశ మొత్తం జీవనోపాధిలో 4.2 శాతంగా ఉంటుందని భావిస్తున్నారు.

కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ (2020) గిగ్, ప్లాట్ఫామ్ వర్కర్లకు సామాజిక భద్రతా ప్రయోజనాల వరిధిని విస్తరించడం ద్వారా గణనీయమైన పురోగతిని సూచిస్తుంది.

శీతోష్ణస్థితి మార్పు, హరిత ఇంధన పరివర్తన

వాతావరణ మార్పును ప్రస్తుత కాలపు కఠిన వాస్తవికతగా గుర్తించి, విపరీతమైన వాతావరణ సంఘటనల ఫ్రీక్వెన్సీ మరియు తీవ్రత పెరుగుదలను సూచించే అంచనాలను గుర్తించిన సర్వే, దాని అనుబంధ ఫలితాన్ని ఉద్యోగాలు మరియు ఉత్పాదకతను కోల్పోవడంగా పేర్కొంది.

గ్రీన్ టెక్నాలజీని అవలంబించడం, హరిత ఇంధన ప్రత్యామ్నాయాలకు మారడం ద్వారా దాని వాతావరణ ప్రతికూల ప్రభావాలను తగ్గించడం మరొక అంశం. ఈ ధోరణి వ్యాపారాల హరిత పరివర్తన ఇఎస్‌జీ ప్రమాణాల అనువర్తనాన్ని సులభతరం చేసే పెట్టుబడులతో నడిచే బలమైన ఉద్యోగ సృష్టి ప్రభావాన్ని చూడటానికి వ్యాపారాలకు దారితీస్తోంది.

పెరుగుతున్న భారత కార్పొరేట్ రంగం

2020 -2023 ఆర్థిక సంవత్సరాల మధ్య లాభాలు నాలుగు రెట్లు పెరగడంతో భారత కార్పొరేట్ రంగం లాభదాయకత 2024 ఆర్థిక సంవత్సరంలో 15 ఏళ్ల గరిష్టానికి చేరుకుందని ఆర్థిక సర్వే పేర్కొంది.

పెట్టుబడులు పెట్టడం, కార్మికులను చేర్చుకోవడం మధ్య సరైన సమతుల్యతను సాధించాల్సిన బాధ్యత వ్యాపారాలకు ఉందని సర్వే పేర్కొంది. కృత్రిమ మేధస్సు పట్ల మోజు, పోటీతత్వం తగ్గిపోతుందనే భయంతో వ్యాపారాలు ఉపాధి కల్పనలో తమ బాధ్యతను, సామాజిక సుస్థిరతపై దాని ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకోవాలి.

నాణ్యమైన ఉపాధి కొరకు అగ్రో ప్రాసెసింగ్, కేర్ ఎకానమీ

2023-24 ఆర్థిక సర్వే ప్రకారం భారత్, వివిధ వాతావరణ మండలాలలో భిన్నమైన వ్యవసాయ ఉత్పత్తులను సృష్టించగలదు. గణనీయమైన గ్రామీణ శ్రామిక శక్తిని ఉత్పాదకంగా నిమగ్నం చేయగలదు. ఇందులో లాభదాయకమైన పార్ట్‌టైమ్ ఉపాధిని కోరుకునే మహిళలు, చిన్న,మధ్య తరహా వ్యవసాయ-ప్రాసెసింగ్ యూనిట్లను నిర్వహించడానికి సాంకేతిక నైపుణ్యం కలిగిన విద్యావంతులైన యువత ఉన్నారు.

ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్మికులకు మరింత ఉత్పాదక తక్కువ ఆర్థిక ఒత్తిడి ఉన్న రంగాలకు మార్చడానికి పుష్కలమైన అవకాశం ఉంది. వ్యవసాయంలో తక్కువ విలువ జోడింపు, వైవిధ్యమైన, స్థానిక ఆహార ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ కూడా ఈ రంగంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టించడానికి దేశానికి మంచి అవకాశాన్ని అందిస్తుంది. వ్యవసాయ-ప్రాసెస్డ్ ఉత్పత్తి డిమాండ్ కోసం మరిన్ని మార్గాలు కూడా ఉన్నాయి. కార్మిక, లాజిస్టిక్స్, క్రెడిట్ మార్కెటింగ్ కోసం మెగా ఫుడ్ పార్క్, స్కిల్ ఇండియా, ముద్ర, ఒక జిల్లా-ఒక ఉత్పత్తి వంటి బహుళ కార్యక్రమాల మధ్య సమన్వయం నుండి ఈ రంగం ప్రయోజనం పొందవచ్చు.

జనాభా, లింగ డివిడెండ్లు రెండింటినీ కలిగి ఉన్న భారతదేశం వంటి యువ దేశానికి సంరక్షణ ఆర్థిక వ్యవస్థ చాలా ప్రాముఖ్యతను కలిగి ఉంది. వృద్ధాప్య జనాభా భవిష్యత్తు సంరక్షణ అవసరాలకు సిద్ధం కావాల్సిన అవసరాన్ని సర్వే ప్రధానంగా ప్రస్తావించింది. సంరక్షణ పనిని నిర్వచించడం సంరక్షణను 'పని'గా గుర్తించడానికి మొదటి అడుగు అని 2023-24 ఆర్థిక సర్వే పేర్కొంది.

రాబోయే 25 ఏళ్లలో భారతదేశం యొక్క సంరక్షణ అవసరాలు గణనీయంగా విస్తరిస్తాయని పేర్కొంది. ఎందుకంటే వృద్ధాప్య జనాభా కొనసాగుతున్న జనాభా పరివర్తనను అనుసరిస్తుంది, అయితే పిల్లల జనాభా సాపేక్షంగా గణనీయంగా ఉంటుంది. 2050 నాటికి పిల్లల వాటా 18 శాతానికి (అంటే 30 కోట్ల మందికి), వృద్ధుల నిష్పత్తి 20.8 శాతానికి (అంటే 34.7 కోట్ల మందికి) పెరుగుతుందని అంచనా. అంటే 2022లో 50.7 కోట్ల మంది ఉంటే, 2050 నాటికి దేశంలో 64.7 కోట్ల మందిని చూసుకోవాల్సి ఉంటుంది.

భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా మహిళా కార్మిక శక్తి భాగస్వామ్య రేటు (ఎఫ్ఎల్ఎఫ్పిఆర్) తక్కువగా ఉండటానికి మహిళలపై సంరక్షణ యొక్క అసమాన భారాన్ని గుర్తించిన సర్వే, లింగం, వేతనం లేని సంరక్షణ పనిని తొలగించడం ద్వారా మహిళలకు సమాన అవకాశాలను నిర్ధారించడానికి కూడా ప్రాధాన్యత ఇస్తుంది.

భారతదేశంలో వయోవృద్ధుల సంరక్షణ కోసం సంస్కరణలు

పెరుగుతున్న వృద్ధ జనాభాతో ముడిపడి ఉన్న అంశం సంరక్షణ బాధ్యత. దీని కోసం భవిష్యత్తులో ఆరోగ్యకరమైన వృద్ధుల సంరక్షణ విధానాన్ని రూపొందించడం అవసరం. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి భారతదేశం చేయవలసిన జాబితాలో సంరక్షణ ఆర్థిక వ్యవస్థను అగ్రశ్రేణి అంశంగా సర్వే పేర్కొంది. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నివేదిక ప్రకారం, 60-69 సంవత్సరాల వయస్సు గల జనాభా యొక్క ఈ 'సిల్వర్ డివిడెండ్' ను ఉపయోగించడం వల్ల ఆసియా ఆర్థిక వ్యవస్థలకు జిడిపి సగటున 1.5 శాతం పెరుగుతుందని అంచనా.

కేంద్ర బడ్జెట్ అభివృద్ధికి బాటలు వేసే బడ్జెట్

- వికసిత్ భారత్ వైపు వేగంగా అడుగులు

- ప్రజల ఆశలు, ఆశయాలకు, ఆలోచనలకు ప్రతిరూపం

- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్

హైదరాబాద్ జూలై 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్);లోక్ సభలో కేంద్రపంత్రి నిర్మలా సీతారమన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధికి రూటు వేసే బడ్జెట్ అని, స్వయం సమృద్ధి సాధించేలా, స్వయం ఉపాధికి పెద్దపీట వేసే బడ్జెట్ అని డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు. అంతేకాకుండా పెట్టుబడులను ఆకర్షించే.. ఎగుమతులను పెంచే బడ్జెట్ అని కొనియాడారు. వికసిత్ భారత్ వైపు వేగంగా అడుగులు వేసేలా బడ్జెట్ రూపకల్పన జరిగిందని తెలిపారు. పేదలు, రైతులు, మధ్య తరగతి ప్రజలు, రహదారులు, ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం అందించేలా బడ్జెట్ ను రూపొందించడం ప్రజల ఆశలు, ఆశయాలకు, ఆలోచనలకు ప్రతిరూపంగా ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి పెద్దఎత్తున నిధులు కేటాయించారు. గృహ నిర్మాణ రంగానికి భారీ కేటాయింపులు జరిగాయి. గత ఐదేళ్లలో రెండున్నర కోట్ల ఇండ్ల నిర్మాణం జరగగా.. రానున్న కాలంలో మరో 3 కోట్ల ఇండ్లు నిర్మించేలా బడ్జెట్ లో కేటాయింపులు జరపడం శుభప్రదం. ఎంఎస్ఎంఈల పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రోత్సాహకాలు ప్రకటించడం హర్షణీయం. ముద్ర రుణాల పరిమితి రూ. 20 లక్షలకు పెంచి స్వయం ఉపాధికి పెద్దపీట వేశారు. కోటి మంది నిరుద్యోగులకు పారితోషకం ఇచ్చేలా ఉత్సాహాన్ని నింపేలా ప్రకటించారు. కోటి కుటుంబాలకు 300 యూనిట్ల మేరకు సోలార్ విద్యుత్ ఉచితంగా అందించడం గొప్ప విషయం. దారి లేని కుగ్రామాలకు రోడ్లువేసే కార్యక్రమాన్ని ఎంచుకోవడం గ్రామీణాభివృద్ధికి దోహదమవుతుంది. 2014కు ముందు ప్రభుత్వాలు ప్రకటించిన బడ్జెట్ అంచనాలు అందనివిగా ఉండేవి.. నేడు నిర్మలా సీత

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ పై ఎంఐఎం జెండా ఎగరాలి

-పట్టణంలోని 13వార్డుల్లో ఎంఐఎంను క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలి

-ఎంఐఎం పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జి సమద్ బిన్ అబ్దాద్ పిలుపు

రాజన్న సిరిసిల్ల, జులై 23 :(నేటినిజం ప్రతినిధి): రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ పై ఎంఐఎం పార్టీ జెండా రెపరెపలాడించాలనీ, అందుకోసం క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని ఎంఐఎం పార్టీ రాష్ట్ర సభ్యత్వ నమోదు ఇంచార్జ్ సమద్ బిన్ అబ్దాత్ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా కోరుట్లలో సమద్ బిన్ అబ్దాత్ పర్యటించారు. కోరుట్ల పట్టణంలోని గజమ్స్ బ్యాంకెట్ హాల్ లో ఇంఛార్జి సమద్ బిన్ అబ్దత్ ముందుగా కమిటీ నాయకులు, డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులతో సమావేశం అయ్యారు. అందరి అభిప్రాయ సేకరణ అనంతరం సభ్యత్వ నమోదు పుస్తకాలను పంపిణీ చేశారు. సభ్యత్వ నమోదు కోసం తాత్కాలిక అడ్ హక్ కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం సమద్ బిన్ అబ్దాత్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల లో ఎంఐఎం పార్టీ జెండా ఎగురవేయాలి అంటే ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలను తెలుసుకొని నిత్యం ప్రజల్లో ఉంటూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 20స్థానాల్లో పోటీ చేసేందుకు తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ కసరత్తు చేస్తున్నారని చెప్పారు. పార్టీని జగిత్యాల జిల్లాలో సంస్థగతంగా, నిర్మాణపరంగా బలోపేతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పదునైన మెట్టుగా శ్రమించాలని విజ్ఞప్తి చేశారు. వివాదాల కతీతంగా, క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా పార్టీ సభ్యత్వ నమోదును పూర్తి చేయాలని ఆదేశించారు.

రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన పలు కీలక అంశాలపై పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు

. కోరుట్ల కు మొట్ట మొదటిసారిగా విచ్చేసిన సమద్ బిన్ అబ్దాద్ కు, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కు తో కోరుట్ల పట్టణ కమిటీ నాయకులు పూలమాలలు వేసి, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, కౌన్సిలర్ అబ్దుల్ రఫీ, నాయకులు రౌఫ్ రహమాన్, చాన్ భాయి, రహీం, మజ్ హర్, వాజిద్, ముశ్తాఖ్, ముజాహిద్, కలీమ్, హఫీజ్, మొహసీన్, షాబద్దీన్, మున్నా, సురేష్, ఖాళీళ్, రైస్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన నెయ్యి కొనుగోలుకు నలుగురితో కమిటీ ఏర్పాటు : టీటీడీ ఈవో

తిరుపతి, జులై 23 : తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలు మరింత నాణ్యంగా, రుచికరంగా అందించాలనే లక్ష్యంతో, ఇప్పటికే తీసుకున్న చర్యల వల్ల లడ్డూ ప్రసాదాల రుచి, నాణ్యత పెరిగిందని టీటీడీ ఈవో జె. శ్యామలరావు చెప్పారు. తిరుమల గోకులం విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో మంగళవారం మీడియాతో మాట్లాడారు.

లడ్డూ నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టామని, నాణ్యమైన నెయ్యి ద్వారా లడ్డూ నాణ్యత పెరుగుతుందని నిపుణులు తెలిపారన్నారు. ప్రస్తుతానికి అడల్ట్రేషన్ టెస్ట్ చేసే పరికరం టీటీడీ(ఆ) వద్ద లేదని, త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నాణ్యమైన నెయ్యి కొనుగోలుకు సంబంధించి నలుగురు ప్రముఖ డైరీ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇందులో ఎన్‌డీఆర్‌వీ విశ్రాంత ఆచార్యులు డా.సురేంద్ర నాథ్, హైదరాబాద్ కు చెందిన డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, ప్రొఫెసర్ స్వర్ణ లత, బెంగుళూరుకు చెందిన డాక్టర్ మహదేవన్ ఉన్నారన్నారు. ఈ కమిటీ వారంరోజులలో నివేదిక అందిస్తుం దని తెలిపారు.

క్వాలిటీ నెయ్యి కోసం టెండర్ లో ఎలాంటి అంశాలు చేర్చాలని ఈ కమిటీ దిశ నిర్దేశం చేస్తుందన్నారు. నెయ్యి(ఉష్ణవవ) కి సువాసన చాలా అవసరమని, వీటి ద్వారా రేటింగ్ వేయడానికి నివేదిక ఇవ్వాలని కమిటీని కోరినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుత సప్లయర్స్ ను పిలిచి క్వాలిటీ నెయ్యి సరఫరా చేయాలని సూచించాం. కొన్ని సంస్థలు హై క్వాలిటీ నెయ్యి పంపిస్తున్నారు, మరికొన్ని సంస్థలు నాసిరకం నెయ్యి అందిస్తున్నాయి. ఓ సంస్థ అడల్ట్రేట్ నెయ్యి ఇస్తున్నట్లు, వెటిటబుల్ ఫ్యాట్ కలుపుతున్నట్లు ఎన్ఏబీఎల్ టెస్ట్ లో తేలిందన్నారు.

టీటీడీకి నెయ్యి సరఫరా చేస్తున్న ఐదుగురు సరఫరాదారులలో ఒకరు నెయ్యి నాణ్యత ప్రమాణాలు సరిపోలడం లేదని మరియు కల్తీ నెయ్యిని సరఫరా చేస్తున్నట్లు పరీక్షల్లో నిర్ధారణ అయినట్లు చెప్పారు. టెండర్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఒక కంపెనీని బ్లాక్ లిస్ట్(ఙశ్రీనీఱ శ్రీతిబబి) లో పెట్టామని వెల్లడించారు. మరో కంపెనీపై చర్యలు తీసుకుంటామన్నారు. రెండు కంపెనీలకు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసినట్లు ఆయన వివరించారు.

ఎంఐఎం పార్టీ తాత్కాలిక అడ్ హక్ కమిటీ ఏర్పాటు

రాజన్న సిరిసిల్ల, జులై 23 :(నేటినిజం ప్రతినిధి): ఎంఐఎం పార్టీ సభ్యత్వ నమోదు కోసం తాత్కాలికంగా కోరుట్ల పట్టణ పార్టీ అడ్ హక్ కమిటీని ఎన్నుకున్నట్లు పార్టీ రాష్ట్ర సభ్యత్వ నమోదు ఇంచార్జి సమద్ బిన్ అబ్దాత్ ప్రకటించారు.

ఇది తాత్కాలిక కమిటీ మాత్రమేనని ఇట్టి కమిటీని బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు అప్రూవల్ అయ్యాక ప్రకటిస్తామన్నారు. సభ్యత్వ నమోదును త్వరితగతిన పూర్తి చేసి వార్డు కమిటీల అధ్యక్షులను కమిటీ సభ్యులను ఎన్నుకొని అనంతరం పూర్తిస్థాయి కమిటీని తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాలతో ఏర్పాటు చేస్తామని సమద్ బిన్ అబ్దాత్ వెల్లడించారు.

మరోసారి కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మోసం : వినోద్ కుమార్

హైదరాబాద్, జులై 23 : కేంద్రంలో నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ ఊసేలేదు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టానికి అనుగుణంగా నిధులు కేటాయిస్తానని చెప్పారు. కానీ, అమరావతికి మాత్రమే రూ.15 వేల కోట్లు కేటాయించారని మాజీ ఎంపీ బోయనపల్లి వినోద్ కుమార్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌పైఆయన స్పందించారు. ఏపీలోని శ్రీకాకుళం చెన్నై కారిడార్ గురించి ప్రస్తావించారు. అదే సమయంలో హైదరాబాద్, నాగ్‌పూర్ కారిడార్‌కు కూడా నిధులు కేటాయిస్తే బాగుండేదన్నారు.

ఉత్తర తెలంగాణ జిల్లా వాసులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. పోలవరానికి జాతీయ హోదా ఇవ్వడం మంచిదే. కానీ, తెలంగాణలోని ప్రాజెలను పట్టించుకోకపోవడం దురదృష్ట కరమన్నారు. ఈ బడ్జెట్ కేవలం చంద్రబాబు, నితీష్ కుమార్‌కు మేలు జరిగేలా ఉందన్నారు. తెలంగాణ నుంచి గెలిచిన కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇకనైనా కొట్లాడాలన్నారు. ముఖ్యంగా ఖాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, నవోదయ విద్యాలయాలు ,రైల్వే లైన్లు తదితర విషయాల్లో పట్టుబట్టి బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యేలోపు సాధించుకోవాలన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు తీపికబురు.. రూ.30లక్షల ప్రమాద బీమా వర్తింపజేయనున్నట్లు సింగరేణి..!

హైదరాబాద్, జులై 23 : కాంట్రాక్ట్ ఉద్యోగులకు సింగరేణి శుభవార్త చెప్పింది. కంపెనీలో పని చేస్తున్న దాదాపు 25వేల మంది ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు రూ.30లక్షల ప్రమాద బీమా సదుపాయం వర్తింపజేస్తున్నట్లు ప్రకటించింది. హెచ్‌డీఎఫ్‌సీ సాలరీ అకౌంట్ ఉన్న ప్రతి కాంటాక్టర్ ఉద్యోగికి బీమా అమలవుతుందని చైర్మన్, ఎండీ బలరామ్ ప్రకటించారు. సింగరేణి భవన్‌లో ఆయన ఆయన కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమంపై సంస్థ డైరెక్టర్లు, ఏరియా జీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రమాద బీమా సదుపాయం వర్తింపజేసేందుకు ప్రతీ కాంట్రాక్ట్ ఉద్యోగి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో సాలరీ అకౌంట్ ఉండాలన్నారు. ఈ విషయంలో ఏరియా జీఎంలు సంబంధిత కాంట్రాక్టర్ల ద్వారా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇప్పటికే సింగరేణి ఉద్యోగుల కోసం ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్‌ల ద్వారా రూ.కోటి ప్రమాద బీమా వర్తింపజేస్తున్నామని సీఎం, ఉప ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించామన్నారు. అలాగే కాంట్రాక్టు కార్మికుల సంక్షేమం కోసం హెచ్‌డీఎఫ్‌సీతోనూ ఒప్పందం చేసుకుని రూ.30లక్షల ప్రమాద బీమా వర్తింపజేయనున్నట్లు తెలిపారు. ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా కాంట్రాక్టు ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్మిక చట్టాలు, కోర్టు దిశా నిర్దేశం ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పీఎఫ్, సీఎంపీఎఫ్, పింఛన్ కోసం జీతంలో కొంత రికవరీ చేసి.. కాంట్రాక్టర్ల ద్వారా అంతే మొత్తాన్ని కలిపి వారి ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందన్నారు. జీతాలు, పీఎఫ్, సీఎంపీఎఫ్ చెల్లింపులు సకాలంలో సంక్రమంగా జరిగేందుకు వీలుగా వారికి సంబంధించిన మస్టర్లను కూడా వెబ్ అప్లికేషన్ ద్వారా నమోదు చేసే ప్రక్రియను చేపడుతున్నట్లు ఆయన వివరించారు. వచ్చే నెల మొదటివారం నుంచి అమలులోకి తీసుకురానున్నట్లు వివరించారు.

ఖర్గే నివాసంలో కూటమి నేతల భేటీ..

న్యూఢిల్లీ, జులై 23 :కాంగ్రెస్ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఆ పార్టీ అధ్యక్షుడు ఖర్గే సమక్షంలో ఎఐఆఎం కూటమి ఫ్లోర్ లీడర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎఐఆఎం కూటమి సీనియర్ నేతలు హాజరయ్యారు.

ఢిల్లీలోని ఖర్గే నివాసంలో జరిగిన ఈ సమావేశంలో నేడు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నేతలంతా చర్చలు జరుపుతున్నారు.

కాగా, ఈ భేటీలో కూటమిలోని లోక్‌సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లు, కేసీ వేణుగోపాల్, శరద్ పవార్, సంజయ్ రౌత్ తదితరులు హాజరయ్యారు.

పచ్చదనంతోనే సంపూర్ణ ఆరోగ్యం : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

హైదరాబాద్, జులై 23 : పచ్చదనంతోనే మానవాళి మనుగడకు దోహదం చేకూరుతుందని, ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరా ప్రాంతాల్లో మొక్కను నాటి దానిని సంరక్షించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. మంగళవారం జీడిమెట్ల డివిజన్ శ్రీనివాస్‌నగర్‌లో వెల్ఫేర్ అసోషియేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవకార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మానవాళి మనుగడ సాధించాలంటే మొక్కలు పెంచాలన్నారు.

పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టాలంటే అడవులను కాపాడుకోవాలన్నారు. భవిష్యత్ తరాలకు అందమైన పుడమిని అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారి కె. నాగేంద్ర బాబు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్దిరాములు, సుధాకర్‌గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లాగౌడ్, విజయహరీశ్, కాలే నగేశ్, సంజీవ్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సాగర్‌రెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో భారీగా తెలంగాణ మద్యం పట్టివేత.. ఇద్దరు మహిళల అరెస్ట్

శ్రీశైలం, జులై 23 : తెలంగాణ నుంచి శ్రీశైలానికి ఆర్టీసీ బస్సులు భారీగా మద్యం తరలించిన ఇద్దరు మహిళలను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 248 తెలంగాణ క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

శ్రీశైలం వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు కథనం ప్రకారం మంగళవారం నంద్యాల జిల్లా శ్రీశైలం గ్రామానికి చెందిన రాత్లావత్ బుజ్జిబాయి, మహబూబ్‌నగర్ జిల్లా ఐనోల్ మండలం కొర్రతాండకు చెందిన కేతావత్ శాంతి అనే ఇద్దరు మహిళలు టీఎస్‌ఆర్టీసీ బస్సులో శ్రీశైలంకు మద్యం తరలించారు.

సమాచారం అందుకున్న పోలీసులు ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకుని విచారించగా వారి వద్ద నుంచి తెలంగాణకు చెందిన 248 క్వార్టర్ బాటిళ్లలు లభ్యం అయ్యాయని ఆయన వివరించారు. ఇద్దరు మహిళలను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు

బడ్జెట్ నిరుత్సాహపరిచింది : వైఎస్ షర్మిల

హైదరాబాద్, జులై 23 : ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో మంగళవారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ బాగా నిరుత్సాహపరిచిందని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల అసంతృప్తి వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో అసలు ఏమీ లేదు..గణాంకాలపై స్పష్టత లేదు, బడ్జెట్ కేవలం మ్యానిఫెస్టోలా ఉందని పెదవివిరిచారు. బడ్జెట్‌లో అంకెలు ఉండాల్సి ఉన్నా కేవలం ప్రకటనలు, హామీలే ఉన్నాయని వ్యాఖ్యానించారు.

ఏపీ ప్రజలకు సైతం ఈ బడ్జెట్‌తో ఒరిగిందేమీ లేదని దుయ్యబట్టారు. ఎన్నో విషయాలపై అస్పష్టత ఉందని, ఏపీ ప్రజలను ఈ బడ్జెట్ బాగా నిరాశపరిచిందని షర్మిల పేర్కొన్నారు. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (జనితీనీ ః బీటణవబి 2025) సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్ సభలో ప్రవేశ పెట్టారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 8 నెలల కాలానికి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్మలమ్మ తాత్కాలిక బడ్జెట్ ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. ఇక కేంద్రంలో మరోసారి మోదీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇవాళ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

ఉపాధి కల్పనకు నూతన అధ్యాయం.. యువత, మహిళల సాధికారతకు పెద్దపీట.. అమిత్‌షా

న్యూఢిల్లీ, జులై 23 : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఉపాధి, అవకాశాల కల్పనకు కొత్త అధ్యాయం కల్పించిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. సంపన్న దేశంగా అవతరించేందుకు మార్గం సుగమం చేసిందని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పారిశ్రామిక కేంద్రంగా భారత్ ఆర్థిక వృద్ధి రేటును ప్రోత్సహించేందుకు ప్రధాని నరేంద్రమోదీ అచంచలమైన నిబద్ధతకు ప్రతిబింబంగా కేంద్ర బడ్జెట్ ఉందని మంగళవారం 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికగా పోస్ట్ పెట్టారు. ఆదాయం పన్ను అంచనా నిబంధనలను సరళతరం చేయడం ద్వారా వేతన జీవులకు ఉపశమనం కల్పించిందని తెలిపారు.

బడ్జెట్ ఫర్ వికసిత్ భారత్ అనే హ్యాష్ ట్యాగ్ పై ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టిన అమిత్ షా.. భారతీయుల విశ్వాసం, ఆశలు, ఆకాంక్షలకు కేంద్ర బడ్జెట్ ప్రతిబింబంలా నిలిచిందని వ్యాఖ్యానించారు. రైతులకు పలు అవకాశాలు కల్పించడంతోపాటు మహిళలు, యువతకు సాధికారత కల్పించే దిశగా అడుగులేసిందన్నారు. తద్వారా సంపన్న దేశంగా, స్వయం సమృద్ధి భారత్ నిర్మాణానికి బడ్జెట్ కీలక ముందడుగు వేసిందని పేర్కొన్నారు. 'ప్రజానుకూల, అభివృద్ధి అనుకూల మార్గదర్శన బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నా' అని పేర్కొన్నారు.

క్రెడిట్ కార్డులతో మూవీ టిక్కెట్‌లపై ఆపర్లే ఆఫర్లు - సినీ ప్రియులకు ఈ కార్డులతో ఎన్నో ప్రయోజనాలు

హైదరాబాద్, జులై 23 :క్రెడిట్ కార్డులతో మూవీ టిక్కెట్‌లపై ఎన్నో ఆఫర్లు కలవని పైసాబజార్ క్రెడిట్ కార్డ్స్ హెడ్ రోహిత్ చిబ్బర్ తెలిపారు. సినీ ప్రియులకు ఈ కార్డులతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. పైసాబజార్ సిఫార్సు చేసే ఈ క్రెడిట్ కార్డులతో.. ఇకపై మూవీకి వెళ్లినప్పుడు ఉత్తేజకరమైన ప్రయోజనాలతో పాటు అధిక మొత్తంలో డబ్బును ఆదా చేసుకోవచ్చని పేర్కొన్నారు. డైరెక్ట్ డిస్కౌంట్, బై వన్ గెట్ వన్ రూపంలో అందించనున్న చలనచిత్ర ప్రయోజనాలతో కూడిన ఉత్తమ క్రెడిట్ కార్డులు కూడా ఉన్నాయన్నారు. అవి పీవీఆర్ ఐనాక్స్ కోటక్ క్రెడిట్ కార్డు, బుక్ మై షో ఆర్బీఎల్ బ్యాంకు ప్లే క్రెడిట్ కార్డు, యాక్సిస్ బ్యాంక్ మై జోన్ క్రెడిట్ కార్డు, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ స్మార్ట్ ఎర్న్ క్రెడిట్ కార్డు, ఐడీఎఫ్సీ ఫస్ట్ వెల్త్ క్రెడిట్ కార్డు, యాక్సిస్ బ్యాంక్ నియో క్రెడిట్ కార్డులు కలవన్నారు. ఈ కార్డులతో అనేక ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. వారాంతంలో టిక్కెట్ల కోసం వేలల్లో ఖర్చు పెట్టే అవస్థలు నుంచి తప్పించుకోవచ్చన్నారు. క్రెడిట్ కార్డుల పై సినిమా ప్రయోజనాలు సాధారణంగా జాయినింగ్/యాక్టివేషన్ బెనిఫిట్ ఉంటాయన్నారు. సినిమాల్లో డైరెక్ట్ డిస్కౌంట్, బై వన్ గెట్ వన్ రూపంలో వస్తాయన్నారు. సినిమా ప్రయోజనాల కోసం ప్రత్యేకంగా క్రెడిట్ కార్డ్‌ని ఎంచుకున్నప్పుడు తప్పనిసరిగా గరిష్ట తగ్గింపు, కనీస టిక్కెట్ విలువ, ఇతర నిబంధనలు, షరతులను చెక్ చేసుకోవాలని తెలిపారు. బుక్ మై షో, పేటీఎం మూవీస్ వంటి బుకింగ్ ప్లాట్ ఫారమ్‌లు కూడా అనేక ఆఫర్లను అమలు చేస్తాయన్నారు. ఇప్పటికే ఉన్న మీ కార్డులలో అందుబాటులో ఉన్న ఆఫర్లను కూడా తనిఖీ చేయాలన్నారు. వినియోగదారులు ఆన్‌లైన్‌లో సినిమా టిక్కెట్‌లను బుక్ చేయడం ద్వారా గణనీయంగా పొదుపు చేయవచ్చన్నారు. క్రెడిట్ కార్డులను ఎంచుకోవడానికి సినిమాలపై పొదుపు మాత్రమే ప్రమాణం కాకూడదన్నారు. ఇతర ఫీచర్లు మీ ఖర్చు విధానాలతో సరిచూసుకోవాలన్నారు. తద్వారా కార్డు నుంచి గరిష్ట విలువను పొందగలుగుతారని తెలిపారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.